
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కాకినాడ

జిల్లా వార్తలు

ఆదివారం 15 డిసెంబరు 2024 | 5

ఆన్‌లైన్‌లో బుకింగ్ సౌకర్యం

పాపికొండలు, భద్రాచలం, దిండి వెళ్లడానికి ఆన్‌లైన్‌లో కూడా టికెట్లు అందుబాటులో ఉంటాయి. రాజమహేంద్రవరంలోని టూరిజం కార్యాలయాల్లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు.98486 29341, 99519 68200, 98488 83091 నెంబర్లలో సంప్రదించి మరిన్ని వివరాలను తెలుసుకోవడంతోపాటు టికెట్లు కొనుగోలు చేయవచ్చు. లోకల్ రైడింగ్‌కి అక్కడికక్కడే టికెట్లు ఇస్తారు. టూర్ ఆపరేటర్ల ద్వారా కూడా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. దిండి రిసార్ట్స్‌కు ఆన్‌లైన్ సదుపాయం అందుబాటులో ఉంది. ఆన్‌లైన్‌లోనే టిక్కెట్లు, రూమ్‌లు బుక్ చేసుకోవచ్చు.



పిఠాపురంలో నీటి సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైన వారిని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

ఏకగ్రీవాలు పోటెత్తాయి

- జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం
- దాదాపు అన్నిచోట్లా అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు ఏకగ్రీవం
- పోటీచేసిన ప్రతిచోటా టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి విజయబావుటా
- అనేకచోట్ల మూడు పార్టీలు కలిసి పదవులు పంపకంతో కలిసి నడిచిన వైనం
- వైసీపీ కకావికలం కావడంతో ఈ పోటీకి సాహసించని వైనం
- పిఠాపురం నియోజకవర్గం తాటిపర్తి నీటి సంఘం ఎన్నికల్లో ఉద్రిక్తత
- అభ్యర్థులిద్దరూ అస్వస్థతకు గురవడంతో మల్లవరం పీబీసీ ఎన్నిక వాయిదా

(ఆంధ్రజ్యోతి- కాకినాడ)

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. దాదాపు అన్నిచోట్లా పెద్దగా పోటీలేకపోవడంతో అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. గడచిన అయిదేళ్ల పాలనలో వైసీపీ జిల్లాలో సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేసేసింది. ఎన్నికలు నిర్వహించకుండా వాటిని నిస్తేజం చేసేసింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే సాగునీటి సంఘాల ఎన్నికలకు పచ్చజెండా ఊపింది. ఈ నేపథ్యంలో జిల్లాలో శనివారం 236 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగ్గా, దాదాపు అన్నీ ఏకగ్రీవమై కూటమి పార్టీల ఖాతాలో పడ్డాయి. ఈ మూడు పార్టీలు ఎక్కడికక్కడ సమన్వయం చేసుకుంటూ పదవుల పంపకంలో ఐక్యంగా ముందుకు కదిలి మంచి ఫలితాలు రాబట్టాయి. వాస్తవానికి కొన్ని నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తుడిచిపెట్టుకుపోయింది. ఎక్కడా ఏడింటికి ఒక్క సీటంటే ఒక్కటి కూడా గెలవలేదు. దీంతో అన్ని నియోజకవర్గాల్లోను కూటమి ఎమ్మెల్యేలే ఉన్నారు. దీంతో శనివారం నాటి ఎన్నికల్లో గోదావరి డెల్టా, ఏలేరు, పంపా, సుబ్బారెడ్డిసాగర్, తాండవ రిజర్వాయర్ల పరిధిలో సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీకి టీడీపీ, జనసేన, బీజేపీ నుంచే పోటీకి అభ్యర్థులు బరిలో నిలబడ్డారు. అటు ఓటమి తర్వాత వైసీపీ జిల్లాలో నామరూపాల్లేకుండా పోవడం, ఆ పార్టీని ముందుకు నడిపించే నాయకుడు కూడా లేకపోవడంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీకి పెద్దగా ఎవరూ ముందుకు రాలేదు. ఫలితంగా అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు పోటీచేసిన దాదాపు అన్ని స్థానాలు ఏకగ్రీవమైపోయాయి. ఉదయం 8 గంటలకు తొలుత ప్రాదేశిక నియోజకర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. మధ్యాహ్నం నుంచి సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక జరిగింది. ఎక్కడా అల్లర్లు, గొడవలు జరగకుండా కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూం నుంచి అధికారులు ఈ ఎన్నికలను పర్యవేక్షించారు. ప్రధానంగా ఎన్నికల్లో టీడీపీ తరపున సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నిలబడినచోట ఉపాధ్యక్ష పదవి జనసేనకు ఇచ్చేలా కూటమి పార్టీల నేతలు అంగీకారానికి వచ్చారు. జనసేన నుంచి అధ్యక్ష స్థానానికి బరిలో ఉన్నచోట టీడీపీ అభ్యర్థికి ఉపాధ్యక్ష పదవి వచ్చేలా నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. బీజేపీ అధ్యక్ష పదవికి బరిలో ఉన్నచోట మిగిలిన పదవులను టీడీపీ, జనసేనలు పంచుకున్నాయి. ప్రధానంగా తొండంగి మండలంలో 16 నీటి సంఘాలకు 144 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరపలో తొమ్మిది నీటి సంఘాలకు, కిర్లంపూడి, యు.కొత్తపల్లి, గండేపల్లి, కోటనం దూరు, తుని మండలాల్లో సాగునీటి సంఘాల ఎన్నికలన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 11 సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాగా తుని మండలంలో ఏకగ్రీ వంగా ఎన్నికైన అధ్యక్ష,ఉపాధ్యక్షులను మాజీ మంత్రి యనమల అభినందించారు. అటు పిఠాపురంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఇతర సభ్యులను మాజీ ఎమ్మెల్యే వర్మ అభినందించారు. రైతులకు ఏకష్టం వచ్చినా అంతా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కాగా గొల్లప్రోలు మండలం తాటిపర్తి కోదండరాముని చెరువు నీటి సంఘం ఎన్నికల్లో ఇరువర్గాల మధ్య వివాదం నెలకొని ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ఎన్నికల అధికారి ఇక్కడ ఎన్నిక వాయిదా వేశారు. గొల్లప్రోలు మండలం మల్లవరం పీబీసీ నీటి సంఘం అధ్యక్ష ఎన్నిక వాయిదా పడింది. అధ్యక్ష పదవికి పోటీ పడిన అభ్యర్థులు ఇద్దరు ఒకేసారి అస్వస్థతకు గురి కావడంతో అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. కాగా ఈ నెల 17న జిల్లాలో 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికలు జరగనున్నాయి.

1965 ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికలు ఏకగ్రీవం

కలెక్టరేట్(కాకినాడ)/జీజీహెచ్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): శనివారం కాకినాడ జిల్లాలో నిర్వహించిన నీటి వినియోగదారుల సంఘాల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికల ప్రక్రియ స్వల్ప సంఘటనలు మినహా సజావుగా జరిగిందని ఎన్నికల నోడల్ అధికారి, ఏలేరు డివిజన్ డీఈఈ జి.శేషగిరిరావు తెలియజేశారు. జిల్లాలోని 236 సాగునీటి వినియోగదారుల సంఘాల పరిధిలోని 1984 ప్రాదేశిక నియోజక వర్గాలకుగాను 1965 టీసీలకు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. ఒక నియోజక వర్గం, పిఠాపురం మండలం, మంగితుర్తి, వై ఆర్పీటిసి-2 మాత్రమే ఎన్నిక ద్వారా ఎంపిక జరిగిందన్నారు. మిగిలిన 18 టీసీలలో తాటిపర్తి కోదండరామ టాంక్ (పెద్దటాంక్)కు సంబంధించిన 6టీసీల ఎన్నిక వాయిదా పడగా, మరో 12 టీసీలు క్యాజువల్ వేకెన్సీలుగా మిగిలి పోయాయన్నారు. ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికలు పూర్తయిన సాగునీటి వినియోగదారుల సంఘాలకు సాధారణ సర్వసభ్య సమావేశాలు నిర్వహించగా టీసీ సభ్యులు ఆయా సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. మొత్తం 236 నీటి వినియోగదారుల సంఘాలకుగాను, 234 సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తయ్యాయి. టీసీ ఎన్నికలు వాయిదాపడిన కారణంగా తాటిపర్తి కోదండరామా టాంక్ నీటి వినియోగదారుల సంఘం, సమావేశ కోరం లేనందున పీబీసీ-11 మల్లవరం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల అధికారి పబ్లిష్ చేసిన వెన్యూలలో జరుగగా, కలెక్టరేట్ నుంచి నోడల్ అధికారి జి.శేషగిరిరావు, ఇరిగేషన్ డీఈ రవికుమార్, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్‌రావు, సమన్వయపరిచారు. కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ రాహుల్‌మీనా పర్యవేక్షించారు. ఎస్పీ శ్రీకాంత్ పాటిల్ ఆదేశాలతో ఎన్నికలు జరిగిన అన్ని చోట్ల బందోబస్తు నిర్వహించారు.

తాటిపర్తి నీటి సంఘం ఎన్నికల్లో వివాదం



తాటిపర్తి కోదండరాముని చెరువు నీటి సంఘం ఎన్నికల్లో వివాదంతో మోహరించిన పోలీసులు



మల్లవరం పీబీసీ నీటి సంఘం ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు ప్రకటిస్తున్న ఎన్నికల అధికారి

మల్లవరంలోనూ వాయిదా


గొల్లప్రోలు రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం తాటిపర్తి కోదండరాముని చెరువు నీటి సంఘం ఎన్నికల్లో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడి ఉద్రిక్తత నెలకొంది. నీటి సంఘం ఎన్నికలకు తాటిపర్తిలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటుచేశారు. నిర్ణీత సమయానికి కొంత ఆలస్యంగా ఒక వర్గానికి చెందినవారు రావడం, అదే సమయానికి గేట్లు వేసి ఉండడంతో వారంతా గేట్లు దూకి లోపలకు వచ్చారు. దీనికి మరో వర్గం అభ్యంతరం తెలియజేసింది. దీంతో రెండువర్గాలు వాగ్వాదానికి దిగాయి. ఉద్రిక్తత నెలకొనడంతో పిఠాపురం సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు భారీగా అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. శాంతిభద్రతల సమస్య దృష్ట్యా ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి డీకే నారాయణ ప్రకటించారు. అలాగే మల్లవరం పీబీసీ నీటి సంఘం-11 ఎన్నికల్లో 12 ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అనంతరం అధ్యక్ష పదవికి ఇరువురు అభ్యర్థులు తటవర్తి కొండయ్య, పాలపర్తి సత్యనారాయణలు నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ అనివార్యమైంది. ఈ దశలో పోటీలో ఉన్న కొండయ్య బయటకు వెళ్లి కొంత సమయం తర్వాత అస్వస్థతకు గురయ్యారు. దీంతో అధ్యక్ష ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి, ఈవోపీఆర్డీ కుమార్ ప్రకటించారు.

ఆదివారం ప్రత్యేకం

అలా చూసొద్దాం!



గోదారి తీరం.. ఆనందం..ఆహ్లాదం



గోదావరిలో పాపికొండల మధ్య నుంచి వెళుతున్న బోటు

వీకెండ్ సంస్కృతి గోదావరి జిల్లాలకు వచ్చేసింది.. శనివారం వస్తుందంటే చాలు. కుటుంబంతో హాయిగా ఎక్కడికో చోటకు ఎగిరిపోవాలి.. ఆదివారమంతా ఆనందంగా గడపాలి.. ప్రతి నెలా చాలామందికి ఇదో పెద్ద టాస్క్. ఇదో క్వశ్చన్ మార్క్? ఎందుకంటే మన దగ్గర ఏ ప్రాంతాలు ఉన్నాయి.. ఎలా వెళ్లాలి..? చుట్టూ ఉన్న అందం.. ఆహ్లాదం గురించి చాలామందికి అవగాహనే లేదు. ఒకసారి గోదావరిలో విహరించామంటే ఆ ఆనందమే వేరు.. కుటుంబంతో హాయిగా గడపొచ్చు.. కొత్త అనుభూతిని పొందొచ్చు..

- గోదారిలో ఎన్నెన్నో అందాలు
- పర్యాటకులకు స్వర్గధామం
- పాపికొండలు చూస్తే మరువలేం
- దిండి వెళితే.. వదిలి రాలేం
- ప్రకృతి ఊరు..చింతూరు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

చుట్టూ కొండల మధ్య గోదారి అందాలను ఆస్వాదించి.. పేరంటాలపల్లిలో శివుడిని చూసి.. భద్రాచలం రాములోరి దర్శనం చేసుకుని.. ఇలా ప్రయాణం సాగిస్తే.. ఆ ఆనందం.. ఆ అనుభూతే వేరు.. ఇక కోనసీమలోని దిండి రిసార్ట్స్.. చింతూరు వెళ్లామా మూడు నదుల సంగమం చూసిరావొచ్చు.. ఒకసారి చూసి వచ్చామా.. మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తాయి.. మనసుకు అంత ఆహ్లాదం.. ఆనందాన్ని అందిస్తాయి.. అంత దూరం వెళ్లలేమా గోదావరిలో లోకల్ బోటింగ్ ఆహ్వానం పలుకుతోంది. లాహిరి లాహిరి లాహిరిలో అంటూ ఈ వీకెండ్ ఒకసారి అలా వెళ్లి.. మన గోదావరిని చూసొద్దాం.. మరో లోకంలో విహరించి వద్దాం..కుటుంబంతో కలిసిన మధుర స్మృతులను జ్ఞాపకంగా మలుచుకుందాం.



లోకల్ అందాలకూ బోట్లు

రాజమహేంద్రవరంలో లోకల్ అందాలను తిలకించడానికి టూరిజంశాఖ ఐదు బోట్లను నడుపుతోంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం చీకటిపడే వరకూ వీటిని అందుబాటులో ఉంచుతున్నారు. రోడ్ కం రైలు బ్రిడ్జి నుంచి పాత వంతెన వరకూ 20 నిమిషాల పాటు హాయిగా సోయగాలను తిలకించవచ్చు. మేజు వాణి, చిత్రాంగి, పొంటూన్ బోట్లకు పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.50, ధరణిలో పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.120 రుసుం నిర్ణయించారు. పొంటూన్ బోటు పుష్కరఘాట్ నుంచి, మిగతా మూడూ మార్కండేయస్వామి సమీపంలో ఉన్న పర్యాటకశాఖ జలవిహార నియంత్రణ కేంద్రం నుంచి ఆపరేట్ చేస్తున్నారు. స్పీడు బోటులో రూ.500 చెల్లించి ఓ పది నిమిషాల పాటు రైడ్ చేయొచ్చు. ఈ స్పీడు బోటుకు డిమాండ్ ఉంది. ఆదివారాల్లో రద్దీగా ఉంటుంది.

పాపికొండల నడుమ..

పాపికొండలు రమణీయమైన ప్రదేశం. ఒక రోజు టూర్ ప్యాకేజీ. రాజమహేంద్రవరం టూరిజం కార్యాలయం వద్దకు ఉదయం 7 గంటలకు చేరుకుంటే ప్రత్యేక వాహనంలో గండి పోచమ్మ ఆలయం వరకూ తీసుకెళతారు. అక్కడి నుంచి పాపికొండలకు బోట్లు బయలుదేరతాయి. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేస్తారు. ఎంటర్‌టైన్ మెంట్‌కి కొదవ ఉండదు. జాలీగా సాగిపోతుంది. పేరంటాల పల్లి వద్ద కాసేపు హాల్ట్‌లో శివుడిని దర్శించుకోవచ్చు. సాయంత్రం 5 గంటలకు గండి పోచమ్మ ఆలయానికి చేరుకుని అక్కడి నుంచి వాహనాల్లో 7 గంటలకు రాజమహేంద్రవరం తిరిగి వస్తారు. ఈ ప్రయాణానికి పెద్దలకు రూ.1250, పిల్లలకు రూ.1050. గండిపోచమ్మ ఆలయం వద్ద ఉండే బోటు దగ్గరకు నేరుగా వస్తామంటే పెద్దలకు రూ.వెయ్యి, పిల్లలకు రూ.800 చెల్లిస్తే సరిపోతుంది.

భద్రాచలం ఇలా వెళ్లొచ్చు..

పాపికొండలకు వెళ్లినట్టే రాజమహేంద్రవరం నుంచి పేరంటాలపల్లి వరకూ బోటులో వెళతారు. అక్కడ వేరే బోటు ద్వారా సాయంత్రం 4 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. ఒకవైపు ప్రయాణానికి రూ.2500. తిరుగు ప్రయాణంలో బోటులో రావాలంటే మరో రూ.2500 చెల్లించి మరుసటి రోజు ఉదయం బయలుదేరే బోటులో రావొచ్చు.



చింతూరు నుంచి బోటు షికారు

ప్రకృతి సోయగాల టూరు ..చింతూరు

(చింతూరు-ఆంధ్రజ్యోతి)

అది మూడు రాష్ట్రాల ముఖద్వారం.. మూడు నదుల సంగమం.. జలపాతాల సోయగం.. పాపికొండల విహారం చింతూరు డివిజన్‌కే సొంతం. ప్రకృతి ఆరాధకులకు ఇదో ముచ్చటైన ప్రదేశం. హిందీ, ఒడియా, ఆదివాసీ, తెలుగు భాషల కలయిక ఇక్కడ మనం వినవచ్చు. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే శబరి, ఒడిశా నుంచి వచ్చే సీలేరు నదులు చింతూరు మండల శివారు గ్రామమైన కల్లేరు వద్ద సంగమమవుతుంటాయి. అక్కడి నుంచి మరో 18 కిలోమీటర్ల దూరం పయనించి కూనవరం వద్ద గోదావరి ప్రవాహంలో ఈ రెండు నదులు కలుస్తుంటాయి. చింతూరుకు 8 కిలోమీటర్ల దూరంలో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రవేశాలను చూడొచ్చు. మోతుగూడెం వద్ద పొల్లూరు జలపాతాలు, చింతూరు, మారేడుమిల్లి నడుమ సోకిలేరు వ్యూ పాయింట్ అబ్బురపరుస్తుంటాయి. వరరామచంద్రపురం నుంచి బోట్లపై పాపికొండల విహార యాత్రతో పులకరించవచ్చు. మోతుగూడెంలో 460 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రానికి చెందిన నీటి కాల్వలు, రిజర్వాయర్ చూడముచ్చట గొలుపుతాయి. చింతూరు నుంచి 30 కిలోమీటర్ల దూరంలో కూనవరం వద్ద మూడు నదుల సంగమం చూడవచ్చు. అక్కడి నుంచి 22 కిలోమీటర్లు ప్రయాణిస్తే పోచవరం వస్తుంది. అక్కడి నుంచి 20 కిలోమీటర్ల దూరం బోటుపై ప్రయాణించి పాపికొండలు చేరుకోవచ్చు. పోచవరం నుంచి పాపికొండలకు ఒక్కొక్కరికి బోటు ఛార్జి రూ.1000 వంతున చెల్లించాలి. ఈ ఛార్జిలోనే భోజనం, టీ, టిఫిన్, స్నాక్స్ బోటులోనే సమకూరుస్తారు.

దిండి వెళితే.. మరచిపోలేమండి..

(అమలాపురం- ఆంధ్రజ్యోతి)

గలగలపారుతున్న గోదావరిలో పడవ ప్రయాణం ఓ మధురానుభూతి. కోనసీమ జిల్లాలోని వశిష్ఠ నది చెంతన మలికిపురం మండలం దిండిలో కేరళ తరహా హౌస్‌బోట్లలో నదీ విహారం చేయొచ్చు. దిండి రిసార్ట్స్‌లో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వసతి గదులతోపాటు హౌస్‌బోట్లు, వశిష్ఠ బోటు, స్పీడు బోట్లు ఉన్నాయి. ఇక్కడ గంటల వారీ ప్యాకేజీలు అమలవుతాయి. వైనతేయ నదీపాయ పేరుతో హౌస్‌బోటులో ప్రత్యేక హంగులతో పర్యాటకులకు నదీ విహారం చేయనుంది. గోదావరి, వశిష్ఠ, ఆత్రేయ పేర్లతో బోట్లు ఉన్నాయి. హౌస్‌బోటులో నలుగురు పెద్దవారు, నలుగురు పిల్లలకు ప్యాకేజీ రూ.15 వేలు. గోదావరి బోటులో 20 మంది, వశిష్ఠ బోటులో 20 మంది, ఆత్రేయ బోటులో పదిమంది పర్యాటకులు ఉంటే నదీ విహారానికి బయలుదేరతాయి. వీటిని ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఈ బోట్ ప్యాకేజీ కోసం దిండి రిసార్ట్స్ సెల్ నెంబరు 98487 80524లో సంప్రదించవచ్చు. దిండిలో మరో మూడు ప్రైవేటు రిసార్ట్స్ ఉన్నాయి. సోంపల్లిలో కోనసీమ రిసార్ట్స్, ఓడలరేవులో సముద్ర రిసార్ట్స్, అయినవిల్లిలో విల్లా రిసార్ట్స్, పాశర్లపూడి, యానాం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు రిసార్ట్స్ ఉన్నాయి.



దిండి విహారానికి ఫ్యామిలీ బోట్..

బోటింగ్ సాగుతుందిలా..

యానాం నుంచి సావేరీ బోటు ద్వారా సాగర సంగమ విహారం, బోడసకుర్రు, పాశర్లపూడి, ఆదుర్రు, సోంపల్లి, అంతర్వేది, సఖినేటిపల్లి, ఎదుర్లంక, దిండితో వివిధ నదీ పరివాహక ప్రాంతాల్లో బోటు షికార్లకు ఏర్పాటు చేశారు. వీటితోపాటు కాట్రేనికోన మండలం కందికుప్ప, తాళ్లరేవు మండలం కోరంగి నుంచి మడ అడవుల్లో పడవల ద్వారా విహారయాత్ర సాగించడానికి అటవీశాఖ ఏర్పాట్లు చేసింది.



సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి కె.కన్నబాబు

కార్పొరేషన్ అధికారులతో కన్నబాబు సమీక్ష

కార్పొరేషన్ (కాకినాడ), డిసెంబరు14: (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి కె.కన్నబాబు శనివారం రాత్రి కాకినాడ నగరపాలక సంస్థకు విచ్చేశారు. ఆయనకు కమిషనర్ భావన పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, టీపీఆర్‌వో శైలజ ఇతర అధికారులతో పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి కన్నబాబు సమావేశమయ్యారు. రెవెన్యూ వసూళ్ల ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ సమస్యలతోపాటు ఇతర అంశాలను అధికారులు కన్నబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఇంజనీరింగ్, ఆరోగ్య విభాగాలపైనా సమీక్షించారు.

బియ్యం శాంపిల్స్ ఫలితాలు నిర్ధారించారు

- ఫలితాల నివేదిక కలెక్టర్‌కు అందజేత
- ఎట్టకేలకు నౌకలో శాంపిల్స్ నిర్ధారణ

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ సముద్ర తీరంలో లంగరేసుకుని ఉన్న స్టెల్లా ఎల్ పనామా నౌకలో సేకరించిన బియ్యం శాంపిల్స్ ఫలితాలను నిర్ధారించారు. ఆ ఫలితాల నివేదికను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్టు సమాచారం. ఈనెల 4వ తేదీన అధికారుల బృందం నౌకలో తనిఖీలు చేసి 36 శాంపిల్స్ సేకరించారు. వాటిలో పీడీఎస్ బియ్యం ఆనవాళ్లపై పౌరసరఫరాలశాఖ ల్యాబ్‌లో పరీక్షించారు. ల్యాబ్ నుంచి ఫలితాలు రావడానికి దాదాపు పది రోజుల సమయం పట్టింది. ల్యాబ్ ఇచ్చిన ఫలితాల నివేదికను కలెక్టర్ షాన్‌మోహన్ అధ్యయనం చేసిన తర్వాత మీడియాకు విడుదల చేయనున్నారు.

జిల్లా సమీక్ష సమావేశం రద్దు

కాకినాడ కలెక్టరేట్‌లో ఆదివారం జరగాల్సిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం రద్దు అయినట్టు కలెక్టరేట్ ఏవో రామ్మోహన్‌రావు తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేసినట్టు ప్రకటించారు.



కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం అందిస్తున్న మత్స్యకార నాయకులు

ఫార్మా కంపెనీల కాలుష్యం రాకుండా చూడాలంటూ మత్స్యకారుల ధర్నా

ఫార్మా విషతుల్య వ్యర్థాల వల్లే మత్స్య సంపద కనుమరుగు

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కాకినాడ తీరప్రాంతంలో యు.కొత్తపల్లి మండలం పరిధిలో ఉన్న ఫార్మా కంపెనీల వల్ల మత్స్య సంపద కనుమరుగవుతుందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తంచేశారు. యు.కొత్తపల్లి మండలంలో మూలపేట, కోనపాపపేట మత్స్యకారులు శనివారం జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు నూరాడ రాజు మాట్లాడుతూ తీర ప్రాంతంలో దివీస్, అరబిందో వంటి ఫార్మా కంపెనీలు విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల మత్స్య సంపద ఆవిరి అయిపోతోందన్నారు. ఈ పరిశ్రమల యాజమాన్యం సముద్రంలో రెండు కిలోమీటర్ల మేరకు పైపులైన్ నిర్మించి రాత్రి సమయంలో రహస్యంగా కాలుష్యాన్ని విడుదల చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్లే చేపలు చనిపోవడంతో పాటు, మత్స్య సంపద కనుమరుగవుతోందన్నారు. దీనివల్ల మత్స్యకారులు నష్టపోతున్నారన్నారు. మత్స్యకారులు నాయకులు కంబాల రాంబాబు మాట్లాడుతూ ఫార్మా కంపెనీలు విడుదల చేస్తున్న నీటి కాలుష్యం వల్ల మత్స్య సంపదకు తీవ్రనష్టం జరుగుతోందన్నారు. ఈ సమస్యపై ఎన్నికల సమయంలో పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఫార్మా కంపెనీల వల్ల మత్స్యకారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్య సంపదకు నష్టం జరిగితే మత్స్యకారుల జీవనప్రమాణాలకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. కలెక్టర్ ఈ సమస్యను సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకారుల నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

రేపు మోగనున్న నెలగంట!

ధనుర్మాసం ఆరంభం.. గ్రామాల్లో సంతరించుకోనున్న సంక్రాంతి శోభ



(ఆంధ్రజ్యోతి- అమలాపురం రూరల్)

ధనుర్మాసం నెల ప్రారంభమైందంటే చాలు సంక్రాంతి సందడి మొదలవుతుంది.. సనాతన కాలం నుంచి సంక్రాంతిని నెలరోజుల పండుగగా జరుపుకుంటున్నారు. సూర్యుడు వృశ్చిక రాశి నుంచి ధనుస్సు రాశిలోకి ప్రవేశించడంతో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశించగానే దేవాలయాల్లో మోగించే ఘంటానాదాన్నే నెలగంట అంటారు. ఈనెల 16నుంచి శ్రీవైష్ణవులు ధనుర్మాస ఉత్సవాలను ప్రారంభిస్తారు. ధనుర్మాసం ప్రశస్తిని సాక్షాత్తు బ్రహ్మదేవుడు నారదమునికి వివరించారు. బ్రహ్మాండ పురాణం, భాగవతం, ఆదిత్య పురాణాల్లో ధనుర్మాసం ప్రస్తావన ఉంది. శ్రీవైష్ణవులకు పరమ పవిత్రమైన ఈ మాసంలో శ్రీరంగనాథుడిని ప్రసన్నం చేసుకునేందుకు గోదాదేవి పాడిన తిరుప్పావై పాశురాలకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలోనే తిరుప్పావై వ్రతదీక్షలు ఉంటాయి. ఈ మాసంలోనే గోదాదేవి(ఆండాళ్) శ్రీమన్నారాయణుని అర్చించి తరించింది. పన్నిద్దరాళ్వారులలో ఈమె ఒకరు. ఈమెను సాక్షాత్తు భూదేవి అవతారంగా భావిస్తారు. ప్రతి ఏటా కనుమ పండుగ నాడు గోదాదేవి కల్యాణం వైభవంగా జరిపిస్తారు.

ఈ మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. ఈరోజున ఉత్తర ద్వారం(వైకుంఠ ద్వారం) నుంచి దేవతలు విష్ణుమూర్తిని దర్శించేందుకు వైష్ణవ ఆలయాలకు విచ్చేస్తుంటారని చెపుతారు. ఉత్తర ద్వారం నుంచి దేవదేవుని దర్శించేందుకు భక్తులు అధిక ప్రాధాన్యతనిస్తారు. ఇదే నెలలో శుద్ధ పౌర్ణమి రోజున శివాలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. వైష్ణవాలయాల్లో అందించే బాలబోగం ప్రసాదానికి ప్రాధాన్యత ఉంటుంది. సంక్రాంతి పిండివంటల గురించి ఇక చెప్పనవసరం లేదు.

ముత్యాల ముగ్గులు.. గొబ్బెమ్మలు..

సంక్రాంతికి నెలరోజుల ముందు నుంచే తెలుగింటి వాకిళ్ల రంగవల్లుల సింగారంతో మురిసిపోతాయి. మహిళలు రకరకాల రంగులతో కళ్లు చెదిరేలా వాకిళ్లన్నీ ముగ్గులతో ముస్తాబు చేస్తారు. భూ అలంకరణను సంప్రదాయ కళగా పేర్కొంటారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తికి ముగ్గులు నిలువుటద్దంగా నిలుస్తాయి. వేదాల్లో కనిపించే చతురస్రాలు, స్వస్తిక్ గుర్తులే తొలినాళ్లల్లో రంగవల్లులకు ప్రేరణగా నిలిచాయంటారు. ఇక ఖగోళశాస్త్ర విషయాలను తెలుసుకునేందుకు నేలపై ముగ్గులతో బొమ్మలు గీసుకునేవారని, ఇవే కాలక్రమంలో రంగవల్లికలుగా మారినట్టు చెబుతారు. గణిత శాస్త్రంలోని ప్లస్‌లు, మైనస్‌లు, త్రికోణాలు, దీర్ఘ చతురస్రాలు, వృత్తాలు.. ఇలా అన్ని ముగ్గులలో కనిపించడమే దీనికి నిదర్శనం.

ఆరోగ్యదాయకం.. వ్యాయామం..

ఆవుపేడతో కల్లాపి చల్లడం వల్ల పేడలోని ఔషధ గుణాలు, క్రిమికీటకాలపై ప్రభావం చూపి వాటిని నాశనం చేస్తాయి. పేడ చల్లిన ప్రాంతం నుంచి వీచే గాలులు సైతం ఇంటిలోని రోగకారక క్రిములను తరిమికొడతాయి. ఇక రోడ్లపై దుమ్ము ఎగిరి అనారోగ్యం కలిగించకుండా చూస్తుంది. వరి పిండితో వేసే ముగ్గులతో పురుగులు, ఇతర జీవులకు ఆహారమందించినట్టవుతుంది. ముగ్గులు పెట్టడం ఎంత కళాత్మకమో మెదడు మొదలు వేళ్ల చిగుళ్ల వరకు మంచి వ్యాయామం కల్పించే సాధనంగా చెప్పాలి. తెలవారుతున్న వేళ ముగ్గులు వేయడం వల్ల సూర్యకాంతి పడి శరీరానికి కావాల్సిన ఎన్నో విటమిన్లు అందుతాయి. నీళ్లు చల్లడం, ముగ్గులు వేసేటప్పుడు కూర్చుని, నించుని, ఒంగొని, చేతివేళ్లను, పాదాలను అటూఇటూ కదుపుతూ ఉండడం వల్ల శరీరంలోని అన్ని భాగాల్లో కదలిక జరిగి ఉత్సాహభరితంగా మారడమే కాకుండా శరీర భాగాల్లో పేరుకున్న అనవసరపు కొవ్వు కరిగి బరువు తగ్గుముఖం పట్టి ఆరోగ్యాన్నిస్తుంది.

కళాశాలల్లో ఫ్యాషన్‌గా సంక్రాంతి

సంక్రాంతి పండుగ వస్తుందంటే పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు విద్యార్థుల్లో సందడి నెలకొంటుంది. జనవరి ప్రారంభం నుంచి ఆయా కళాశాలల్లో సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిపోయింది. విద్యార్థినులే స్వయంగా పిండివంటలు తయారు చేస్తారు. ఇక వారికి ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. భోగి మంటలు వేయడంతో పాటు ప్రభల ఊరేగింపు నిర్వహించడం, హరిదాసులు, గంగిరెద్దుల ఆటపాటలు చూస్తుంటే సందడిగా ఉంటుంది.



రాజమహేంద్రవరం నగరంలో గాలి నాణ్యతను పెంపొందించే మిషన్



వాటర్ స్ప్రింక్లర్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మిషన్‌ను పరిశీలిస్తున్న నగర కమిషనర్ కేతన్‌గార్గ్ (ఫైల్)

ప్రయోగాత్మకంగా ఇప్పటికే నగరంలో పలు ప్రాంతాల్లో గాలిలో స్ప్రేయింగ్

(ఆంధ్రజ్యోతి-రాజమహేంద్రవరం సిటీ)

గాలిలో నాణ్యతను పెంపొందించే వాటర్ స్ప్రింకిల్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మిషన్ వాహనాన్ని రాజమహేంద్రవరంలో తొలిసారిగా వినియోగించారు. నగరంలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికోసం గాలిలో నాణ్యతను పెంపొందించే వాటర్ స్ప్రింకిల్డ్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మిషన్ వాహనాన్ని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ రూ.47.79 లక్షల వ్యయంతో కొనుగోలు చేసింది. దానిని త్వరలోనే నగరంలో రహదారులు వెంబడి తిప్పి వాయు కాలుష్యాన్ని తగ్గించే పనిలో నగరపాలక సంస్థ నిమగ్నమైంది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) లో భాగంగా గాలి నాణ్యతను పెంచడానికి ఎన్కాప్ నిధులతో వాటర్ స్ప్రింకిల్డ్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మిషన్‌ను కొనుగోలు చేసినట్టు కమిషనర్ కేతన్‌గార్గ్ చెప్పారు. ఈ వాహనం నుంచి మంచినీటిని గాలిలోకి వెదజల్లడం ద్వారా గాలిలోని కాలుష్యాన్ని తగ్గించబడుతుంది. ఈ వాహనంలో క్లోరిన్ తక్కువగా వేసి శుద్ధిచేసిన నీటిని 8 వేల లీటర్లను పిల్ చేస్తారు. ఇది రెండున్న గంటలపాటు వస్తుంది. ఈ సమయంలో మొత్తం నీటిని గాలిలో స్ప్రే చేస్తుంది. దీంతో గాలిలో దుమ్ము, విసర్జిత పదార్థాలు తగ్గుతాయి. కాలుష్య ప్రాంతాలను గుర్తించి అక్కడ వాహనం ద్వారా నీటిని వెదజల్లేందుకు షెడ్యూల్ తయారు చేశారు. ఈ వాహనంలో డ్రైవర్, ఆపరేటర్ ఉంటారు. అభివృద్ధి చెందిన నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ వాహనం ఇప్పుడు రాజమహేంద్రవరంలో తిరగబోతోంది. వాటర్ స్ప్రింకిల్డ్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మిషన్ వాహనాన్ని ఇటీవల ప్రయోగాత్మకంగా నగరంలోని టెస్ట్ డ్రైవ్ చేసి స్ప్రేచేశారు. ఇప్పుడు స్థానికంగా ఉన్న డ్రైవర్, ఆపరేటర్‌లకు శిక్షణ ఇచ్చి వారంరోజుల్లో రాజమహేంద్రవరం రోడ్లపైకి వాటర్ స్ప్రింకిల్డ్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మిషన్ వాహనం తీసుకువస్తారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు చేపడతారు.



ఈ భవనానికి.. 75 గుమ్మాలు



ఆ భవనం నిర్మించి 86 ఏళ్లు కావస్తోంది. 26 స్తంభాలు, నాలుగు ప్రధాన ద్వారాలతో విశేషంగా ఆకట్టుకుంటున్న ఆ పురాతన భవనం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ముంగండలో గ్రామంలో బ్రాహ్మణవీధిలో ఉంది. పూర్వం ఆ గ్రామంలో మునులు సంచరించడంతో మునిఖండ అగ్రహారంగా కూడా పిలవబడేది. మంత్రవాది సుబ్బారాయుడు నిర్మించుకున్న ఆ భవనాన్ని 1938 ఏప్రిల్ 24వ తేదీన గృహప్రవేశం చేశారు. మొత్తం 75 గుమ్మాలు, నాలుగు ప్రధాన ద్వారాలు, 26 ప్రధాన స్తంభాలతో కూడిన భవనాన్ని అప్పట్లో గానుగ సున్నంతో నిర్మించినట్టు చెప్తున్నారు. ఆరోజుల్లో రూ.75 వేలతో నిర్మించిన ఇల్లుకు పైకప్పు సైతం దూలాలు ఏర్పాటుచేసి గానుగ సున్నంతో శ్లాబ్, గోడలను సైతం నిర్మించారు. అందుకే ఆ ఇంట్లో నిత్యం వేడి వాతావరణం ఉంటుందని ఇంటి యజమాని ఒకరు తెలిపారు. ప్రస్తుతం మంత్రవాది సూర్యనారాయణ, మంత్రవాది ప్రసాద్‌లు నివాసం ఉంటున్నారు. కుటుంబీకులు ఎక్కువగా హైదరాబాదులో ఉండడంతో తమ రెండు కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నాయని ప్రసాద్ తెలిపారు. ఈరోజుల్లో ఇటువంటి కట్టడాలు కట్టలేరని ఇల్లంతా టేకు కలపతో నిండిఉందన్నారు. ఉద్యోగాలు నిమిత్తం పట్టణాలు బాటపడుతున్న తరుణంలో ఇటువంటి పురాతన కట్టడాల పరిస్థితి ఇక ప్రశ్నార్థకమే.

- పి గన్నవరం



నమో వేంకటేశాయా...

● వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం ● స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.38,45,961



వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి



వాడపల్లి వెంకన్న ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహిస్తున్న భక్తులు

ఆత్రేయపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తజన గోవిందనామస్మరణతో మార్మోగింది. శనివారం వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, ఐశ్వర్యలక్ష్మిహోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని భారీ క్యూలైన్ల ద్వారా గోవిందనామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. కాలినడకన చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తులాభారాలు, కానుకలు సమర్పించుకుని శ్రీనివాస ప్రాంగణంలోని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.38,45,961 లభించినట్టు ఉపకమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.



సువాసనలు వెదజల్లే పెద్ద అగరబత్తి

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సుగంధ పరిమళాలు వెదజల్లే అతిపెద్ద అగరబత్తిని వెలిగించారు. శనివారం మంగళ దీప్ కంపెనీకి చెందిన పెద్ద అగరబత్తిని వసంత మండపంలో వెలిగించారు. సువాసనలు, వెదజల్లడంతో భక్తులు విశేషంగా ఆశ్వాదించారు. 24 గంటల పాటు ఈ అగరబత్తి వెలుగుతుండటం విశేషం.

నేడు సత్యదేవుడి సన్నిధిలో మెట్లోత్సవం

● మెట్టు,మెట్టుకు పసుపు, కుంకుమలు హారతులు



సత్యదేవుని మెట్లమార్గం

అన్నవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నిత్యం భక్తకోటితో పూజలందుకుంటున్న సత్యదేవుడు తనవద్దకు చేర్చే మెట్లకు ఏడాదిలో ఒకసారి పూజలందుకుంటాయి. ధనుర్మాస ప్రారంభసూచికగా ఈ వేడుక నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలోభాగంగా ఆదివారం ఉదయం 6గంటలకు స్వామి,అమ్మవార్లను మేళతాళాలతో కొండదిగువకు తోడ్కొనివచ్చి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అనంతరం 9గంటలకు తొలిపావంచావద్ద స్వామి, అమ్మవార్లను ఉంచి ప్రత్యేకపూజలు నిర్వహించి తొలిమెట్టు వద్ద ఈవో, ఇతర అధికారులు ముత్తైదువులతో పసుపు, కుంకుమ పూసి. హారతులిచ్చి, నైవేద్యాలు సమర్పిస్తారు. తొలిమెట్టు నుంచి ప్రధానాలయం వద్ద ఉన్న చివరిమెట్టు వరకు ఇదేవిధంగా పండితులు, భక్తులు పూజిస్తారు. ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. మెట్లకు పసుపు, కుంకుమలు రాసేందుకు అన్న వరం, పరిసర ప్రాంతాల నుంచి మహిళలు అధికసంఖ్యలో విచ్చేస్తారు.

సత్యదేవుడికి వేడుకగా ప్రాకారసేవ

రత్నగిరివాసుడైన సత్యదేవుడికి శనివారం ప్రాకారసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు స్వామి,అమ్మవార్లను ప్రధానాల యం నుంచి తిరుచ్చివాహనంపై తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చి మేళతాళాలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమముమ్మారు ప్రదక్షణ గావించారు. అనంతరం హారతులిచ్చి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

కానరాని పులి ఆచూకీ

ప్రత్తిపాడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం బురదకోట రిజర్వ్‌ఫారెస్ట్‌లో సంచరించిన పులి ఆచూకీ వారంరోజులు నుంచి కానరాలేదు. బురదకోట రిజర్వ్ ఫారెస్ట్‌లో లేగదూడను చంపి తిన్న పెద్దపులి మళ్లీ కనిపించకుండా పోయింది. గతవారం రోజులుగా ఈ పులి జాడ కోసం అటవీశాఖాధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేసి గాలింపు జరిపినా పులి జాడ లభ్యం కాలేదు. దీంతో పులి బురదకోట రిజర్వ్ ఫారెస్ట్ నుంచి ఇతర ప్రదేశాలకు తరలివెళ్లిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పులి పాదముద్రల ఆనవాళ్లు కూడా లభించలేదు. బురదకోట రిజర్వ్‌ఫారెస్ట్ చుట్టూ ఉన్న సబ్‌ప్లాన్ ఏజెన్సీ గిరిజన గ్రామాల ప్రజలను అటవీశాఖాధికారులు అప్రమత్తం చేశా రు. పులి ఎదురైనా, సంచరించిన సమాచారం అందించాలని, పులి చొరబడి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు గిరిజనులకు అటవీశాఖ సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరిస్తున్నారు.

ఘనంగా భీమేశ్వరుడి జన్మ నక్షత్ర పూజలు



ప్రత్యేక అలంకరణలో భీమేశ్వరస్వామి

ద్రాక్షారామ, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరుడి జన్మనక్షత్ర పూజలు శనివారం ఘనంగా జరిగాయి. స్వామి జన్మనక్షత్రం మార్గశిర చతుర్థశి(పాషాణ చతుర్థశి) పురస్కరించుకుని ఉదయం 5 గంటలకు తీర్థపు బిందె, సుప్రభాత సేవ జరిగింది. అనంతరం బాలబోగం సమర్పించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు, పురోహితులు, స్వస్తివాచకులచే 6.00 గంటలకు సంకల్పం, గణపతిపూజ, పుణ్యాహవాచనం అనంతరం భీమేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. తదుపరి భీమేశ్వరస్వామివారికి లక్షబిళ్వార్చన వేదమంత్రాలతో నిర్వహించారు. మాణిక్యాంబ అమ్మవారికి లక్షకుంకుమార్చన జరిగింది. పూజాధికాల్లో మంత్రి సుభాష్ తండ్రి, టీడీపీ నేత వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు.

నందివాహనంపై నగరోత్సవం

భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లకు పుష్పాలంకృతమైన నంది వాహనంపై మేళతాళాలు మంగళవాయిద్యాలతో నగరోత్సవం నిర్వహించారు. జన్మనక్షత్రం పురస్కరించుకుని భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవారిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించారు. రాత్రి సోమవార మండపంలో స్వామివారికి ఆస్థాన పూజ నిర్వహించారు అనంతరం నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. మాస శివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వెయ్యి ఒకటి శివలింగాలకు సప్తగోదావరి జలాలతో అభిషేకం నిర్వహించారు. శివమాలధారణ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమం, పూర్ణాహుతి జరిపారు.

మాణిక్యాంబ అమ్మవారికి వెండికవచం బహూకరణ

ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో అష్టాదశ శక్తిపీఠం మాణిక్యాంబ అమ్మవారికి ఇంద్రగంటి ఆంజనేయశర్మ కుమార్తె కొమరిగిరిపట్నంకు చెందిన ఎం.ఎస్.దీప్తి 2 కేజీల వెండి కవచం బహూకరించారు. శనివారం భీమేశ్వరస్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకుని ఆలయసహాయక మీషనరు అల్లు వెంకట దుర్గాభవానికి వెండి కవచం దీప్తి అందజేశారు.

అన్నవరం దేవస్థానం నూతన ఈవోగా

వీర్ల సుబ్బారావు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన ఈవో వీర్ల సుబ్బారావు

అన్నవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం నూతన ఈవోగా వీర్ల సుబ్బారావు శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా స్వామివారి ఆలయానికి చేరుకున్న ఆయనకు సిబ్బంది సాదరస్వాగతం పలకగా స్వామిని దర్శించుకుని అనివేటి మండపంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానని అన్నారు. అనంత రం ఆయన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.సహాయకమిషనర్ రామ్మోహనరావు, పీఆర్వో కొండలరావు, విష్ణు పాల్గొన్నారు.



శిక్షణ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

త్వరలో బీసీ యాక్షన్ ప్లాన్

● మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ ప్రారంభంలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం రూరల్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : ఎస్సీ యాక్షన్ ప్లాన్ మాదిరిగానే త్వరలో బీసీ యాక్షన్ ప్లాన్ ద్వారా యువతకు మరిన్ని అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించబోతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం బీసీ స్టడీ సర్కిల్‌లో మెగా డీఎస్సీ 2024-25 ఉచిత శిక్షణ తరగతులను లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందన్నారు. గత ప్రభుత్వం డీఎస్సీ అంటూ ఊరించి అభ్యర్థులను నిరాశకు గురిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 వేల పైచిలుకు పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిందన్నారు. విజయానికి షార్ట్‌కట్ అనేది ఉండదని కష్టపడి చదవడమే విజయానికి ఏకైక మార్గమని సూచించారు. 14 ప్రదేశాల్లో బీసీ,ఎస్టీ హాస్టళ్లలో సీఎస్ఆర్ ఫండ్ ద్వారా మెరుగైన వసతుల కల్పనకు కృషి చేసిన కలెక్టర్ ప్రశాంతిని అభినందించారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి సబ్జెక్టుపై అవగాహన,చిత్తశుద్ధి,దృఢ సంకల్పం ఉండాలన్నారు. 220 మంది అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులద్వారా శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని అందుకే విద్యాప్రమాణాలు పెంచుతుందన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి మాట్లాడుతూ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తరగతులను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీవో ఆర్.కృష్ణనాయక్, బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి డైరెక్టర్ కేఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ అధికారి పీఎం.రమేష్, సీనియర్ ఫ్యాకల్టీ సూర్యప్రకాశరావు, వసతి గృహాల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



సూర్యోదయం

జగ్గంపేట పంట పొలాల్లో శనివారం తెల్లవారు జామున సూర్యోదయ సమయంలో మంచుతెరల్లోంచి వచ్చిన సూర్యుడి ప్రతిబింబం పంట పొలాల్లో చూపరులను కనువిందు చేసింది.

-జగ్గంపేట

ప్రభుత్వ ఉద్యోగ సంఘాల బల ప్రదర్శన

● ఒక సంఘం మహాసభ.. మరొక సంఘం వనభోజనాలు ● మంత్రి, ఎమ్మెల్యేలకు ఆహ్వానం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 14(ఆంధ్ర జ్యోతి): గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసింది.. ఆ పరిస్థితులను అధిగమించి రాష్ట్ర ప్రగతిని సాధించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెఆర్.సూర్యనారాయణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం జేకే గార్డెన్స్‌లో శనివారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తర్వాత తమ సంఘ జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుని సభ్యత్వాలు నమోదు ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 76శాతం మంది ఉద్యోగులు సభ్యత్వాలు తీసుకుని సంఘాన్ని మరింతగా ప్రోత్సహించారని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగస్తులకు పెండింగ్ బకాయిలు, డీఏ బకాయిలు, ఐఆర్ ప్రకటిస్తామని హామీ ఇవ్వడం తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని బట్టి సమస్యల పరిష్కారానికి కాలవ్యవధి పెట్టుకోవాలన్నారు. వేతన సవరణకు సంబంధించి కమిషన్ వేయడంలో న్యాయబద్ధంగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. సభకు హాజరైన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌లకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందించారు. ఉద్యోగ సమస్యలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తప్పక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అనంతరం ఏపీజీఈఏ జిల్లా నూతన అధ్యక్షుడిగా పిగిరిప్రసాద్ వర్మ, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ఎస్ విల్సన్‌పాల్, సహాధ్యక్షుడిగా చాంబర్లీన్, జిల్లా ఉపాధ్యక్షులుగా రవికుమార్, రాజారావు, కార్యదర్శిగా రమేష్, దినేష్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో ఏపీజీఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేదారీశ్వరరావు, వీఆర్‌వోల సంఘ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రరాజు, ఉద్యోగుల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాజీపఠాన్, వ్యవసాయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టీవీ.రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ



సభకు హాజరైన ఉద్యోగులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మాదంటే మాదంటూ రెండు వర్గాలు వాదులాడుకుంటున్న సంగతి తెలిసిందే. కెఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ చిచ్చుపెట్టిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సూర్యనారాయణ సంఘం నుంచి ప్రధాన కార్యదర్శి ఆస్కారరావు తదితరులను బహిష్కరించగా తామే సూర్యనారాయణను బహిష్కరించినట్టు ఆస్కారరావు తదితరులు చెప్పుకోవడంతో పాటు సూర్యనారాయణకు వ్యతిరేకంగా రాజమహేంద్రవరానికి చెందిన శ్రీకాంత్‌రాజును ప్రెసిడెంట్, ఆస్కారరావు ప్రధాన కార్యదర్శిగా సంఘం నడుపుతున్నారు. గత 3 నెలలుగా వారి మధ్య బాగా విభేదాలు పెరిగాయి. సూర్యానారాయణ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం స్థానిక జెకె గార్డెన్‌లో ఉద్యోగుల మహా సభ నిర్వహించింది. దానికి పోటీగా శ్రీకాంత్‌రాజు తదితరులు ప్రముఖ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో అని చెబుతూ పుష్కర వనంలో వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఇరువర్గాలు మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆది రెడ్డి శ్రీనివాస్‌లను ఆహ్వానించారు. 2చోట్లకు నాయకులు హాజరయ్యారు. ఈ రెండు సంఘాల మధ్య కోర్టు కేసులు కూడా ఉన్నట్టు సమాచారం. సంఘ నేతల మధ్య ఆధిపత్య పోరు వల్ల అసలు మేలు జరుగుతుందా లేక ఈ సంఘాలు నామమాత్రంగానే తమ పబ్బం గడుపుకుంటాయా అనే అనుమానాలు ఉద్యోగుల్లో ఎక్కువయ్యాయి.

సమస్యల పరిష్కారానికి సేవకుడిలా కృషి

● మంత్రి కందుల దుర్గేష్



మంత్రి దుర్గేష్‌ను సత్కరిస్తున్న శ్రీకాంత్, ఆస్కారరావు తదితరులు

దివాన్‌చెరువు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి సేవకుడిలా కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా లాలాచెరువు సమీపంలోని గోదావరి మహాపుష్కర వనంలో శనివారం ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి.శ్రీకాంత్‌రాజు, ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారరావు ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి ఉద్యోగ వేదిక సమస్యల పరిష్కారాలు వనభోజనం అనే కార్యక్రమానికి మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహాజన సభలో ఉద్యోగులందరూ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించిన డిమాండ్లను జాబితాను వారికి అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల పీఆర్సీ, జీపీఎస్ అమలుపై గత ప్రభుత్వం కాలయాపన చేసిందని కానీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై చర్చించుకుని కార్యాచరణ రూపొందించుకుందామన్నారు. వనభోజనాలు కుల భోజనాలుగా మారిన ఈ రోజుల్లో ఉద్యోగులంతా కలసి నిర్వహించుకుంటున్న ఈ వనభోజనాలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వమని, ఉద్యోగస్తులందరికీ మంచి జరుగుతుందన్నారు. శ్రీకాంత్‌రాజు, ఆస్కారరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులకు అనేక రకాల ఆశ చూపి రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు. నేటికీ అనేక డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం వాటిని త్వరగా విడుదల చేయాలని కోరారు. అలాగే ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ వంటి ఖాతాల్లో సొమ్మును విత్‌డ్రా చేసుకునే, లోన్‌లు పొందే అవకాశాన్ని పునరుద్ధరించాలన్నారు. కేవలం ఒక వ్యక్తి వల్లనే సంఘం అనేక ఒడిదుడుకులకు లోనుకావడం సంఘాల చరిత్రలో ఎన్నడూ చూడలేదన్నారు. ఈ ఏడాది జూలై 26న సంఘ అధ్యక్షుడిగా కేఆర్ సూర్యనారాయణ సంఘ బహిష్కరణను ఆమోదించడం, ఉద్యోగభద్రతకు పాటుపడడం, ఇబ్బడిముబ్బిడిగా పెరిగిపోయిన మొబైల్‌యాప్‌లను తొలగించాలి తదితర తీర్మానాలను ఆమోదించామని వారు తెలిపారు. అనంతరం వనభోజనాలు జరిగాయి. ఉద్యోగులు ఆడిపాడారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వైద్యఆరోగ్యశాఖ, ఐసీడీఎస్, వీఆర్వో, సచివాలయ ఉద్యోగులు తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన నాయకులు, దాదాపు 1500 మంది ఉద్యోగులు హాజరయ్యారు.

దొంగనోట్ల ముఠా కోసం గాలింపు

6 ప్రత్యేక బృందాల ఏర్పాటు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సినీఫక్కీ రీతిన రాజమహేంద్రవరంలో శ్రీకాకుళం పోలీసులపై ఎటాక్ చేసి దొంగ నోట్ల ముఠాను పట్టుకునేందుకు తూర్పుగోదావరి జిల్లా పోలీసులు 6 ప్రత్యేక బృందాలను నియమించారు. ఎస్పీ నరసింహకిషోర్ ఆదేశాల మేరకు బృందాలు దొంగ నోట్ల ముఠా ఆచూకీ కోసం గాలిస్తున్నాయి. దొంగనోట్ల ముఠాలోని కీలక వ్యక్తి పశ్చిమగోదావరి జిల్లా నరసాపురానికి చెందిన ప్రభాకర్‌ను భీమవరంలో అరెస్టు చేసిన శ్రీకాకుళం పోలీసులు అతడిని రాజమహేంద్రవరంలో ఉన్న మరొక వ్యక్తిని అరెస్టు చేసేందుకు శుక్రవారం రాత్రి కారులో బయలుదేరారు. అయితే రాజమహేంద్రవరం ఆర్‌టీసీ కాంప్లెక్స్-వీఎల్ పురానికి మధ్య శ్రీకాకుళం పోలీసులపై ఎటాక్ చేసి 2 కార్లలో దొంగనోట్ల ముఠా సభ్యులు ప్రభాకర్‌ను తీసుకెళ్లిపోయారు. ఈ సంఘటనపై రాజమహేంద్రవరం ప్రకాశ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులపై ఎటాక్ చేసి దాడి చేసిన సంఘటనపై చాలా తీవ్రంగా పరిగణించి 6ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ దొంగల ముఠాలో రాజమహేంద్రవరానికి చెందిన మూర్తి అనే వ్యక్తి ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ ముఠాతో రాజమహేంద్రవరానికి ఉన్న లింక్ నేపథ్యంలో కేసు దర్యాప్తు సాగుతున్నట్టు తెలిసింది. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

కల్వర్టును ఢీకొన్న వ్యాన్

ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

చింతూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వ్యాన్ కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ పి.రమేష్ కథనం మేరకు.. రాజానగరం మండలం రామాపురానికి చెందిన కామశెట్టి చంద్రరావు హోల్ సేల్ పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో శనివారం రాజమండ్రి నుంచి వ్యాన్‌లో పండ్లు లోడ్ వేసుకుని చింతూరు మీదుగా కుంట వెళ్తున్న క్రమంలో చింతూరు మండలం వీరాపురం వద్ద వ్యాన్ కల్వర్టును ఢీ కొని పల్టీ కొట్టింది. దీంతో చంద్రరావు తీవ్రంగా గాయపడ్డాడు. వ్యాన్ డ్రైవర్‌తో పాటు చంద్రరావు భార్య స్వల్పంగా గాయపడగా వారిని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చంద్రరావు (75) చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రమేష్ తెలిపారు.



మృతిచెందిన కామశెట్టి చంద్రరావు

గోదావరి జిల్లాల క్రీడాభివృద్ధికి కృషి

నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శ్రీనివాసరావు

ముగిసిన అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ కం విశ్వవిద్యాలయ జట్టు పోటీలు



చాంపియన్‌షిప్ ట్రోఫీ అందుకుంటున్న రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జట్టు

దివాన్‌చెరువు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వ్యాయామ విద్య అధ్యాపకులంతా సమష్టిగా పనిచేసి గోదావరి జిల్లాల క్రీడాభివృద్ధికి కృషిచేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నన్నయ వర్సిటీ విద్య కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ కం విశ్వవిద్యాలయ జట్టు పోటీలు శనివారం ముగిశాయి. 24 ఈవెంట్స్‌లో జరిగిన ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కళాశాల స్థాయి క్రీడా క్యాలెండర్‌ను తయారు చేసి దానికి తగ్గట్టుగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని క్రీడాకారులను రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పతకాలను, ట్రోఫీలను అందజేశారు. అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. మహిళా చాంపియన్ షిప్ ట్రోఫీని భీమవరంలోని డీఎన్ఆర్ కళాశాల కైవసం చేసుకుంది. విశ్వవిద్యాలయం ఫాస్టెస్ట్ మహిళా రన్నర్‌గా గోపన్నపాలెంలోని ఎస్ఎస్ఆర్‌జీసీపీఈ కళాశాలకు చెందిన వి.జయశ్రీ, పురుషుల రన్నర్‌గా గొల్లలమామిడాడలోని డీఆర్‌కే రెడ్డి కళాశాలకు చెందిన రాంబాబు ట్రోఫీలను అందుకోగా వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కార్యనిర్వాహక చైర్మన్ కొండ్రు సుబ్బారావు, కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్‌వీ సుబ్రహ్మణ్యం, పీడీలు ప్రమీలారాణి, సాల్మన్ దేవానంద్, బాలసత్యనారాయణ, రామ్‌గోపాల్, ఫణీంద్ర, మూర్తి, రత్నబాబు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురి నిందితుల అరెస్ట్

కాకినాడ క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ వార్ఫురోడ్డులో ఈ నెల 2వ తేదీన జరిగిన హత్య కేసులో నిందితులను వన్‌టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. సీఐ ఎం నాగదుర్గారావు నిందితుల వివరాలను వెల్లడించారు. స్థానిక పాతబస్టాండ్ వెంకటేశ్వరా కాలనీకి చెందిన బొచ్చు దాలయ్య అలియాస్ దాలీ (29) వార్ఫు రోడ్డులోని సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ పక్క సందులో అపస్మారక స్థితిలో రక్తపు మడుగులో పడి ఉండగా స్థానికులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. అనంతరం వన్‌టౌన్ సీఐ నాగదుర్గారావు, సిబ్బంది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి ఫోరెన్సిక్ వైద్యులుఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఈనెల 12వ తేదీన హత్యకేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితులైన కచ్చేరిపేటకు చెందిన 20 ఏళ్ల పూడి మణికంఠ అలియాస్ మున్నా, పాతబస్టాండ్ చెందిన 29 ఏళ్ల చందాడి నాగబాబు అలియాస్ నాని, వెంకటేశ్వరా కాలనీకి చెందిన 39 ఏళ్ల కర్రి సంతోష్ అలియాస్ చిన్నాలను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో కాకినాడ ఈట్‌స్ట్రీట్‌లో ఉన్న కృపా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వద్దకు దాలీ మద్యం మత్తులో తరచూ వెళ్లి న్యూడిల్స్, ఫ్రైడ్ రైస్ ఉచితంగా ఇమ్మని గొడవ చేసి వారి వ్యాపారానికి ఆటంకం కలిగించేవాడు. ఈ విధంగా పలుసార్లు వేధించడంతో వారు విసుగు చెంది దాలిని చంపేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 1న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గరికి తాగి వచ్చి గొడవ చేయగా తనకు కావాల్సిన ఫుడ్ ఇవ్వకపోయేసరికి కర్రి సంతోష్, చందాడి నాగబాబుల ఇళ్లకు దాలి వెళ్లి గొడవ చేశాడు. దాంతో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ పక్క సందులో దాలి నడిచి వెళ్తుండగా నిందితులు ఇనుప రాడ్లతో తలపై మోది అక్కడ నుంచి పరారయ్యారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి శనివారం కోర్టుకు తరలించగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్టు సీఐ నాగదుర్గారావు తెలిపారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగదుర్గారావు

వైభవంగా దత్తస్వాముల నగరోత్సవం



దత్తాత్రేయస్వామి రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఈవో శ్రీనివాస్, దత్త గురువు శ్రీనివాసరావు

పిఠాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో దత్తస్వాముల నగరోత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. పాదగయ క్షేత్రంలో స్వయంభూ దత్తాత్రేయస్వామి సన్నిధిలో జరుగుతున్న దత్తాత్రేయ జయంతి సప్తాహ మహోత్సవాల్లో భాగంగా ఆరోరోజు స్వామికి లక్ష తులసి అర్చన నిర్వహించారు. దత్తమాల ధరించిన భక్తులకు ఇరుముడి ధారణ జరిగింది. దత్త గురువు వాడ్రేవు శ్రీనివాసరావు మాలధారులకు ఇరుముడిధారణ చేశారు. సాయంత్రం దత్తస్వాముల నగరోత్సవం వైభవంగా జరిగింది. దత్తాత్రేయస్వామి ఉత్సవ మూర్తిని రథంపై ఉంచి దత్తనామస్మరణతో స్వాములు ప్రదర్శనగా తిరిగారు. మధ్యాహ్నం భారీ అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాల్లో ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్, సూపరింటెండెంట్, వీరభద్రరావు, దత్త గురువు వాడ్రేవు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనుల పండువగా తెప్పోత్సవం

పాదగయ క్షేత్రంలోని స్వయంభూ దత్తాత్రేయస్వామి తెప్పోత్సవం శనివారం రాత్రి కనుల పండువగా జరిగింది. పాదగయ పుష్కరిణిలో హంసవాహనంపై స్వామి విహరించారు. స్వామి ఉత్సవమూర్తులతో దత్తస్వాములు పాదగయలో ప్రదక్షిణలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉంచారు. దత్త గురువు వాడ్రేవు శ్రీనివాసరావు, ఈవో శ్రీనివాస్, భక్తుల ఉన్నారు.



హంసవాహనంపై దత్తాత్రేయస్వామి తెప్పోత్సవం

జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలకు...

బాలురు, బాలికల జట్ల ఎంపిక

రామచంద్రపురం (ద్రాక్షారామ), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆదివారం నుంచి హైదరాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి సబ్‌జూనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఏపీ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఈనెల 1 నుంచి 14 వరకు సబ్ జూనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ కోచింగ్ క్యాంపు శాప్ పర్యవేక్షణలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్‌ఏపి, తూర్పుగోదావరి, రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో నిర్వహించిన పోటీల నుంచి ఎంపిక చేసిన 18 మంది క్రీడాకారుల్లో సబ్‌జూనియర్స్ జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల ఏపీ జట్టును ఎంపిక చేసినట్టు శాప్ కోచ్ ఎస్.సంతోష్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లా ఉల్లంపర్రు, మాంటిస్సోరిపాఠశాలలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్‌ఏపి, పశ్చిమగోదావరి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 14 వరకు బాలికల జాతీయ బాస్కెట్‌బాల్ కోచింగ్ నిర్వహించినట్టు శాప్ కోచ్ పి.జగదీష్ తెలిపారు. జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ సబ్ జూనియర్ బాలికల పోటీలో పాల్గొనే ఏపీ బాలిక జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు. శిక్షణను పర్యవేక్షించిన బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి గన్నమని చక్రవర్తి బాలురు, బాలికల జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

బాలుర జట్టు సభ్యులు

ఎస్.శ్రీసాయి చరణ్, వై.సుశ్రిత్, కె.ప్రణీత్, టి.గౌతమ్(తూర్పుగోదావరి), ఇ.చార్లెస్ వెస్లీ(పశ్చిమగోదావరి), జి.జగదీష్, ఎ.మనోఅభిరామ్ (కృష్ణా జిల్లా), పి.జీవన్, బి.ఉజ్వల ఈశ్వర్‌సాయి, ఎం.సంతోష్(అనంతపురం), బి.ఎస్.కార్తికేయ(విశాఖ), బి.సత్యేంద్ర(గుంటూరు) ఎంపిక కాగా.. వి.కిరణ్ (తూర్పుగోదావరి), వి.వహివాట్సన్ (విశాఖ), వి.హర్షిత్(గుంటూరు) స్టాండ్‌బై క్రీడాకారులుగా ఎంపిక చేశారు.

బాలికల జట్టు సభ్యులు

సి.హెచ్. ఐశ్వర్యాంబిక, బి.సాలిని రత్న మాధురి, సిహెచ్. భువనేశ్వరి, డి.హాసిని(తూర్పు గోదావరిజిల్లా), బి.కుసుమ, బి.వర్షిణి, ఆర్.వర్షిణి(కృష్ణా), కె.ఆముక్త, వై.హిమవర్షిణి(విశాఖ), టి.అంజలి, ఎస్.జాస్మిన్(చిత్తూరు), ఎ.వి.ఎల్ అక్షయ(గుంటూరు) ఎంపిక కాగా పి.శాంతి, డి.శంకరి(తూర్పుగోదావరి), ఎస్.ఎస్.ఎన్.ఎస్. ఆకర్షలు స్టాండ్‌బై క్రీడాకారిణిలుగా ఎంపిక చేసినట్టు కోచ్ పి.జగదీష్ తెలిపారు.



జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన బాలుర జట్టు, బాలికల జట్టు సభ్యులు

మైక్రోబయాలజీ పరికరాల ప్రారంభం

జీజీహెచ్ (కాకినాడ), డిసెంబరు 14 (ఆంధ్ర జ్యోతి): మానవ దేహంలోని రక్తం ద్వారా లోనికి చొచ్చుకుపోయిన సూక్ష్మజీవులను వేగంగా కనుగొని త్వరితగతిన చికిత్స అందజేసేందుకు అత్యాధునికమైన వైటెక్ ఎనలైజర్, బాక్ట్ అలెర్ట్ పరికరాలు ఎంతగానో దోహదపడతాయని ఆర్ఎంసీ ప్రిన్సిపాల్, డీఎంఈ, ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డా.డీఎస్‌వీఎల్ నరసింహం అన్నారు. ఆర్ఎంసీకి అనుబంధమైన కాకినాడ జీజీహెచ్, మైక్రోబయాలజీ విభాగంలో శనివారం మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.పీవి ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మైక్రోబయాలజీ పరికరాలను ప్రారంభించిన నరసింహం మాట్లాడుతూ రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ (ఏపిఎస్ ఎంఐడిసి) రూ.40 లక్షల నిధులతో వైటెక్ ఎనలైజర్, బాక్ట్ అలెర్ట్ పరికరాలను సమకూర్చిందన్నారు. ఈ పరికరాల ద్వారా రక్తంలోని కంటికి కనబడని సూక్ష్మక్రిములను త్వరితగతిన కనిపెట్టి మెరుగైన వైద్యం చికిత్సను అందించడంలో ఎంతో ఉపకరిస్తాయన్నారు. డా.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ పరికరాల ద్వారా 30గంటల్లోపే నివేదిక వస్తుందని తద్వారా నాణ్యమైన వైద్య చికిత్స అందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.లావణ్యకుమారి, ఆర్ఎం సీ వైస్ ప్రిన్సిపాల్ డా.ఏవిష్ణువర్ధన్, జీజీహెచ్ డిప్యూటీ సూపరిడెంట్ డా.శ్రీనివాసన్, మైక్రోబయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.నిర్మలా గ్రేస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అరుణకుమారి పాల్గొన్నారు.



పరికరాలను ప్రారంభిస్తున్న డా.నరసింహం

రగ్బీ పోటీలకు ఉమ్మడి జిల్లా జట్లు



రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు పిఠాపురం నుంచి ఎంపికైన జట్ల సభ్యులు

పిఠాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనే జట్లు కాకినాడ జిల్లా పిఠాపురం రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరాయి. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో ఈనెల 15,16వ తేదీల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల, బాలికల జట్ల సభ్యులు పిఠాపురం నుంచి రైలులో బయలుదేరి గుంటూరు చేరుకున్నారు. ఈ టీమ్‌కు మేనేజర్‌గా పీడీ శేషుకుమారి, సురేష్‌లు వ్యవహరిస్తారు. క్రీడాకారులను రగ్బీ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ వి.రామన్నరాజు, అధ్యక్ష, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, పి.లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు కేతవరపు కృష్ణ, సీఈవో నాగలింగేశ్వరరావు, సభ్యులు అభినందించారు.

శ్రీలలితా రైస్ ఇండస్ట్రీస్‌లో రెండో రోజు ఐటీ దాడులు

పెద్దాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం శ్రీలలితా రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల్లో ఆదాయపన్ను శాఖ (ఇన్‌కంట్యాక్స్) అధికారుల దాడులు రెండో రోజు కొనసాగాయి. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాస్ ఇళ్లతో పాటు ఆయన బంధువులు, సిబ్బంది ఇళ్లలో కూడా దాడులు నిర్వహించారు. సంస్థలకు సంబంధించిన పలు కీలక ఫైళ్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. అలాగే వాలుతిమ్మాపురం, వడ్లమూరు వెళ్లే రహదారిలో ఉన్న శ్రీలలితా రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల్లో రికార్డులు తదితర వాటిని తనిఖీ చేసి సిబ్బందిని విచారించారు. గడచిన కాలంలో కొనుగోలు చేసిన భూములు, భవనాలకు సంబంధించిన వివరాలపై ఆరా తీసినట్లు తెలిసింది. అలాగే బినామీల పేరుతో పలుచోట్ల భూములు, భవనాలు, బంగారం కొనుగోలు చేసినట్టు ఐటీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. భూములు ఎంతకు కొనుగోలు చేశారు? కొన్ని భూములను ఎంతకు విక్రయించారు? వాటికి సంబంధించిన పత్రాలు, నిధులు, అకౌంట్లు నిర్వహణ వంటి అంశాలపై అధికారులు ఆరాతీసినట్లు తెలుస్తోంది. బృందాలుగా ఐటీ అధికారులు సంస్థకు సంబంధించిన కార్యాలయాల్లో సోదాలు చేపట్టడంతో పట్టణంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

3,053 కేసులు పరిష్కారం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కేసుల పరిష్కారంలో రాజీ మార్గమే రాజమార్గమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ ఏడాది 4వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి కేసులు పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్‌లో శనివారం రాత్రి 9గంటల వరకు 3053 కేసులు పరిష్కరించారు. వాటిలో సివిల్ 514, క్రిమినల్ 2,405, పీఎల్‌సీ కేసులు 134 పరిష్కరించారు. కక్షిదారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో పూర్వపు తూర్పుగోదావరి జిల్లా పరిధి 4 రెవెన్యూ జిల్లాల పరిధిలో ఉన్న కోర్టుల్లో బెంచీలు ఏర్పాటు చేసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో సివిల్ కేసులు పరిష్కారంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు నిర్వహించిన 3జాతీయ లోక్ అదాలత్ ద్వారా రూ.100 కోట్ల 7లక్షల 19 వేల మేరకు అవార్డ్ ఇచ్చినట్టు తెలిపారు. ఈ బెంచ్‌లలో వన్‌టైం సెటిల్‌మెంట్‌కు అవకాశం ఉందన్నారు. సివిల్ 944 క్రిమినల్ 5191 , మోటార్ వెహికల్ కేసులు 655, పీఎల్‌సీ 562 కలిపి 7352 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఒకటవ అదనపు జడ్జి ఆర్.శివకుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు, రాజమండ్రి బార్ అధ్యక్షుడు టి.వీరేంద్రనాథ్,న్యాయమూర్తులు పాల్గొన్నారు.

కాకినాడ

శృంగారవల్లభస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

పెద్దాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామిని భక్తులు శనివారం దర్శించుకున్నారు. దీంతో రూ.2,42,700 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 5 వేలమంది దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు తదితరులున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం



పిఠాపురంలో బాధితుడికి పరిహారం అందజేస్తున్న అదనపు జిల్లా జడ్జి వాసంతి



పెద్దాపురంలో లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న చంద్రమౌళీశ్వరి

పిఠాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోర్టుల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 119 కేసులు పరిష్కారమయ్యాయి. 12వ అదనపు జిల్లా జడ్జి ఏ.వాసంతి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.విజయరామేశ్వరి నేతృత్వంలోని 3 బెంచీల ముందుకు పలు కేసులు రాగా ఎంవీఓపీ కేసులు 9, సివిల్ కేసులు 36, క్రిమినల్ కేసులు 50, ఎక్సైజు కేసులు 24ను పరిష్కరించారు. రోడ్డు ప్రమాదంలో బాధితుడయిన వ్యక్తికి ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రూ.16.50లక్షల పరిహారాన్ని అదనపు జిల్లా జడ్జి వాసంతి అందజేశారు. అదాలత్‌లో న్యాయవాదులు ఎం.సత్యానవాణిశ్రీ, కె.నూకరాజు, కె. అప్పారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి వాసంతి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో కేసులు సత్వరం పరిషారం కావడంతో కక్షిదారులకు వెంటనే న్యాయం జరుగుతుందన్నారు. ఇందులో పరిష్కారమైన కేసులను ఏ కోర్టులోనూ సవాల్‌చేసే అవకాశం ఉండదన్నారు.

పెద్దాపురంలో..

పెద్దాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఏడవ అద నపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 273 కేసులను పరిష్కరించారు. వీటిలో సివిల్ కేసులు 24, క్రిమినల్ 119, మోటారు వాహనాల ప్రమాదపు కేసులు 2, ప్రీలిటిగేషన్ బ్యాంక్ కేసులు 12, ప్రీలిటిగేషన్ బీఎస్ఎన్ఎల్ కేసులు 4, మనోవర్తి కేసులు 2, సారా కేసులు 110 పరిష్కరించారు. అలాగే రూ.94,44,359 మొత్తాన్ని రాజీ చేశారు. న్యాయమూర్తులు దీపదైవకృప, హర్షవర్ధన్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గన్నంరాజు వినయ్‌తేజ, న్యాయ వాదులు ప్రభూజీ, గణేష్, ఎం.రాంబాబు, పీఎల్వీ నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు.

సానా సతీష్‌కు టీడీపీ నేతల అభినందనలు



రాజ్యసభ సభ్యునిగా నియమితులైన సానా సతీష్‌ను కలిసిన టీడీపీ నేతలు

కాకినాడ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా నియమితులైన సానా సతీష్‌ను టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శనివారం విజయవాడ వెళ్లిన పార్టీ నేతలు ఎంపీ కేశినేని చిన్ని కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌ను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కన్వీనర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబి), రూరల్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కౌజు నెహ్రూ, రూరల్ మండలాధ్యక్షుడు రాందేవ్ సీతయ్య దొర, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, మాజీ జడ్పీటీసీ కాకరపల్లి చలపతి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డిసత్యనారాయణ, కర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్పవరం జంక్షన్: రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు శనివారం విజయవాడలో టీడీపీ కార్యాలయంలో రాజ్యసభకు ఎన్నికైన సానా సతీష్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. సతీష్‌ని కలిసిన వారిలో టీడీపీ నాయకులు కటకంశెట్టి బాబీ, కాకరపల్లి చలపతిరావు, కౌజు నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

దేహదాన పత్రాల అందజేత

కాకినాడ రూరల్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ కాకినాడ మైత్రీకి చెందిన నలుగురు సభ్యులు తమ మరణానంతరం తమ దేహాలను రంగరాయ మెడికల్ కళాశాల అనాటమీ విభాగానికి వైద్యవిద్యార్థుల పరిశోధనల నిమిత్తం అందజేస్తామని అంగీకారపత్రాలను ప్రిన్సిపాల్, డీఎంఈ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహానికి శనివారం అందజేశారు. నరసింహం మాట్లాడుతూ వైద్యవిద్యపరిశోధనలకు దేహదానం ఎంతో అవసరమని ప్రతీ 25 మంది విద్యార్థులు విద్యనభ్యసించేందుకు, పరిశోధన చేయడానికి ఒక దేహం అవసరమని తెలిపారు. డాక్టర్ బాదం బాలకృష్ణ, వెంకటలక్ష్మి, మంగతాయారు, మల్లీశ్వరి పాల్గొన్నారు.



గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రకాష్‌గౌడ్ బాధ్యతలు



ప్రకాష్‌గౌడ్‌ను అభినందిస్తున్న కటకంశెట్టి

కాకినాడ రూరల్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా రూరల్ మండలం కొవ్వాడకు చెందిన మట్టాప్రకాష్‌గౌడ్ శనివారం విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను గౌడ వర్గీయులందరికీ అందించేందుకు కృషిచేస్తానన్నారు. ప్రకాష్‌గౌడ్‌ను కాకినాడ రూరల్ టీడీపీ కోకోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ నాయకులు వెంకట్రాజు, అప్పారావు, సీతయ్యదొర, చలపతి, ప్రకాష్, సత్యనారాయణ అభినందించారు.

నేడు జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు

పిఠాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా బాక్సింగ్ సీనియర్ క్రీడాకారుల ఎంపిక పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం జరుగుతుందని కాకినాడ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి ఎంపిక ప్రారంభమవుతుందని చెప్పారు. ఎంపికలకు వచ్చే ఔత్సాహికులు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలకు 9989001162లో సంప్రదించాలని ఆయన కోరారు.

20 నుంచి సీపీఎం మహాసభలు

పెద్దాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈనెల 20,21,22 తేదీల్లో పెద్దాపురంలో నిర్వహించనున్న సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్ అన్నారు. స్థానిక విలేఖరులతో ఆయన శనివారం మాట్లాడుతూ 20న పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాలతో కూడిన ఫోటో ప్రదర్శన, 21న బహిరంగ సభ, 22 ప్రతినిధులు సభ జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో నీలపాల సూరిబాబు, దారపురెడ్డి సత్యనారాయణ, కృష్ణ, కేదారి నాగు, అప్పన్న పాల్గొన్నారు.

దుకాణం తొలగింపుతో ఆత్మహత్యాయత్నం

కరప/కాకినాడ రూరల్, డిసెంబరు14 (ఆంధ్ర జ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం ఉప్ప లంకలో మత్స్యకారుల షాపులను తొలగించడం వివాదాస్పదమైంది. కాకినాడ-యానాం జాతీయ రహదారిని చేర్చి గతంలో స్థానిక మత్స్యకారులు 5 షాపులను ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక నా యకులు కొంతమంది ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్అండ్‌బీ అధికారులు గత నెలలో 4 షాపులను జేసీబీతో ధ్వంసం చేయించారు. శనివారం ఐదోషాపును తొలగిస్తుండగా షాపు యజమాని మల్లాడి సింహాద్రి అడ్డుకుని తమ బతుకుదెరువును పాడుచేయవద్దని కోరాడు. అధికారులు పట్టించుకోకపోవడంతో సింహాద్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి భార్య, మాజీ ఎంపీటీసీ మల్లాడి దేవి వెంటనే సింహాద్రిని చికిత్స నిమిత్తం కాకినాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. రాజకీయ కక్షతో తమ షాపులను ధ్వంసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.



కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సింహాద్రి

ముగిసిన దత్తజయంతి ఉత్సవాలు



పుష్పాలతో శ్రీపాదశ్రీవల్లభుడు, దత్తాత్రేయుడు, నృసింహ సరస్వతిలకు పూలంగిసేవ

వైభవంగా పూలంగిసేవ, దత్తహోమానికి పూర్ణాహుతి

పిఠాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా శ్రీపాదశ్రీవల్లభుల జన్మస్థానంగా ప్రాచుర్యం పొందిన పిఠాపురంలో శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో వారంరోజులుగా నిర్వహించిన దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరిరోజు ఉదయం మహాగణపతిపూజ, కలశస్థాపన, శ్రీపాదశ్రీవల్లభుల మహిమాన్విత దివ్య పాదపద్మములకు మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకం, శ్రీసూక్త, పురుషసూక్తములతో సహస్ర నామార్చన, మంగళహారతి, మంత్రపుష్పము, వేదపారాయణ, రుత్విక్కులచే మూలమంత్ర అనుష్టానం, గణపతి అధర్వ శీర్ష ఉపనిషత్ పారాయణ, గురుచరిత్ర, శ్రీపాదశ్రీవల్లభ చరితామృత పారాయణ జరిగాయి. దత్తమంత్ర హోమం, అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీపాదశ్రీవల్లభుల దివ్యపాదపద్మములకు వివిధ హారతులు, సాయంకాలార్చన జరిగాయి. రాత్రి దత్తాత్రేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. సర్వపుష్ప శ్రీపాదశ్రీవల్లభులు, దత్తాత్రేయస్వామి, నృసింహ సరస్వతులకు పూలంగిసేవ, బిల్వార్చన నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఉత్సవాలకు మహారాష్ట్ర, ఉభయ తెలుగురాష్ట్రాలు, కర్నాటక, ఉత్తరాది రాష్ట్రాల భక్తులు అధికంగా తరలివచ్చారు. అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాల్లో ఆలయ ఈవో సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి పరామర్శ

కాకినాడ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్ర జ్యోతి): సోదర వియోగంతో బాధపడుతున్న రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మచిలీపట్నంలోని ఆయన నివాసంలో శనివారం కాకినాడ పార్లమెంట్ జనసేన ఎన్నికల ఇన్‌చార్జి మల్లాడి రాజేంద్రప్రసాద్ కలిసి పరామర్శించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మంత్రితో ఫోన్‌లో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు.

'టౌన్ హాల్ సేవలు స్ఫూర్తిదాయకం'



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కాకినాడ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల చరిత్ర గల కాకినాడ లిటరరీ అసోసియేషన్ (టౌన్ హాల్) ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శీతాకాలం సందర్భంగా శనివారం స్థానిక మెయిన్‌రోడ్ టౌన్ హాల్ ప్రాంగణంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండబాబు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆధునీకరించిన టౌన్ హాల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యేటా క్రమం తప్పకుండా పేదలకు దుప్పట్లు పంపిణీ, విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు. టౌన్ హాల్ కమిటీ ఉపాధ్యక్షుడు జీవి రఘునాథ్ (రఘు), కార్యదర్శి పాబోలు చిన్నపున్నయ్య మాట్లాడుతూ సభ్యుల సహకారంతో రూ.2 లక్షలు విలువచేసే దుప్పట్లు 500 మంది పేదలకు పంపిణీ జరిగిందన్నారు. కార్యక్రమంలో కమిటీ సంయుక్త కార్యదర్శి వి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎం.సూర్యనారాయణరాజు కమిటీ సభ్యులు సుసర్ల సుబ్రహ్మణ్యం, బచ్చు శేఖర్, నెక్కంటి శ్రీనివాస్, బచ్చు శివప్రసాద్, ఎం.సత్యనారా యణ, పి.రామచంద్రరాజు, పెద్దిరెడ్డి సతీష్, బసవ ప్రభాకర్, కమిటీ పూర్వ అధ్యక్షుడు భామిరెడ్డి, వెత్సా ఆనంద్, జ్యోతుల రాము పాల్గొన్నారు.

కోనపాపపేటలో 2 వర్గాలపై బైండోవర్ కేసులు



కోనపాపపేట మత్స్యకార వర్గాలను కాకినాడ ఆర్డీవో వద్ద హాజరుపరచిన ఎస్ఐ

కొత్తపల్లి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల కోనపాపపేటలో వరుసగా జరుగున్న సంఘటనలపై మత్స్యకారుల్లో రెండువర్గాలకు చెందిన వ్యక్తులపై కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు సమక్షంలో సెక్షన్ 107 బైండోవర్ కేసులను నమోదు చేసినట్టు కొత్తపల్లి ఎస్ఐ జి.వెంకటేష్ తెలియజేశారు. 25మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. కుల, గ్రామ,సామాజిక బహిష్కరణ చేయడం నేరమని, అలా సామాజిక మాధ్యమాల్లో ప్రచా రం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోనపాపపేటలో నలుగురి గ్రామ బహిష్కరణ ఏమీలేదని స్పష్టంచేశారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు



కరప: పెనుగుదురు నీటిసంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గోవిందరాజులుకు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న అధికారులు







పెద్దాపురం: కట్టమూరు అధ్యక్షుడికి ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తున్న దృశ్యం, పిఠాపురం: ఏలేరు అధ్యక్షుడు బాబూరావును అభినందిస్తున్న నాయకులు, సామర్లకోట: వీకె.రాయపురంలో నీటిసంఘ పాలకవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

కరప, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని 9నీటిసంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు. కరప, పెనుగుదురు, వేములవాడ, వేళంగి, యండమూరు, సిరిపురం, పెద్దాపురప్పాడు, అరట్లకట్ట, గొర్రిపూడి నీటిసంఘాలకు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈనీటిసంఘాల పరిధిలోని 108 ప్రాదేశిక నియోజకవర్గాలు(టీసీ) ఉండగా అన్నింటికీ ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలుకావడంతో ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికల అధికారుల సమక్షంలో ఒక్కో నీటిసంఘంలోని 12మంది టీసీలు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీంగాఎన్నుకున్నారు.

9 నీటిసంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీరే :

వేములవాడ సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులు పుణ్యమంతుల గంగసత్యనారాయణ, టేకుమూడికి తారక్, వేళంగికి చుండ్రు వీరవెంకటసుబ్బారావు, ఆచంట గణపతిరావు, కరపకు మెర్ల వీరవెంకటప్రభాకరచౌదరి, దూబా సత్తిరాజు, పెనుగుదురుకు తుమ్మలపల్లికి గోవిందరాజులు, యామల వీరేంద్ర, పెద్దాపురప్పాడుకు బిరుదా శ్రీనివాసరావు, పాలిక శ్రీనివాసరావు, గొర్రిపూడికి జోకా అప్పలరాజు, కొత్తళ్ల నాగమణి, యండమూరుకి కాకర్లపూడి వెంకటసుబ్బరాజు, ఆకుల సూర్యనారాయణ, సిరిపురం సంఘానికి మీనవల్లి సత్యనారాయణమూర్తి, మాధవరపు వెంకటేశ్వరరావు, అరట్లకట్ట సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సింగం సుబ్బారావు, కురికూరి గోపాలకృష్ణ ఎన్నికయ్యారు.

పండూరు సంఘం అధ్యక్షుడిగా అమ్మిరాజు

సర్పవరంజంక్షన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): పండూరుకు చెందిన నాగిరెడ్డి అమ్మిరాజు పీబీసీ-3 అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జలవనరుల శాఖ అధికారిణి, ఎన్నికల అధికారిణి అబ్బిరెడ్డి సుష్మాలావణ్య తెలిపారు. శనివారం పండూరు జిల్లా పరిషత్తు హైస్కూల్లో పీబీసీ-3 కెనాల్ పరిధిలో సాగునీటి వినియోగ సంఘాలకు 12టీసీలకు ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన టీసీలంతా పీబీసీ-3 కెనాల్ అధ్యక్షుడిగా నాగిశెట్టి అమ్మిరాజు, ఉపాధ్యక్షుడుగా వెన్నా తాతీలుని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అథారిటీ అధికారి కీర్తి, తహశీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు.

సాగునీటి రథసారథులు ఏకగ్రీవం

తాళ్లరేవు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల రథసారధులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శనివారం ఘనంగా సత్కరించారు. మండలంలో సాగునీటి సంఘాల అత్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్ల ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఇంజరం సాగునీటిసంఘం అధ్యక్షుడిగా వేగేశ్న భాస్కరరాజు, ఉపాధ్యక్షుడిగా మేడిశెట్టి కుమారస్వామి, లచ్చిపాలెం అధ్యక్షుడిగా దాసరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కాళ్ల వెంకటేశ్వర్లు, నీలపల్లి అధ్యక్షుడిగా ధూళిపూడి గోవిందరాజులు, ఉపాధ్యక్షులుగా కాలా సత్యనారాయణ, పి.మల్లవరం అధ్యక్షులుగా మొగలతుర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా యెడ్ల సుబ్బారావు, కోరింగ అధ్యక్షులుగా అల్లూరి సాయిబాబ రాజు, ఉపాధ్యక్షులుగా యేరుపల్లి వీరన్న, పటవల అధ్యక్షులుగా కొత్తూరు కాశీశ్వరుడు, ఉపాధ్యక్షులుగా గండి వెంకటేష్, పోలేకుర్రు అధ్యక్షులుగా అల్లూరి రామకృష్ణరాజు, ఉపాధ్యక్షులుగా సూరారపు గంగాభవానీలను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఏకగ్రీవాలే అధికం

సామర్లకోట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు అధిక శాతం ఏకగ్రీవమయ్యాయి. శనివారం రాత్రి తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో వెంకటకృష్ణరాయపురం నీటి సంఘం, సామర్లకోట నీటి సంఘం, ఉండూరు-2 నీటిసంఘం, మామిళ్ళదొడ్డి నీటి సంఘం, జీ.మేడపాడు నీటిసంఘం, పీబీసీ-1 నీటి సంఘం, పీబీసీ నీటి సంఘవ-2, వెంకటపతిరాజు చెర్వు నీటిసంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఆయా సంఘాలకు వరుసగా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొప్పిరెడ్డి వీరాస్వామి, అనుసూరి రాంబాబు, గోలి కృష్ణమూర్తి, ముసిరెడ్డి రాంబాబు, కసిరెడ్డి పార్వతి, దమ్మాల శ్రీనివాసరావు, గొల్లపల్లి గోవిందరాజులు, పాలచర్ల శ్రీనివాసు, పెంటా వీర్రాజులు తదితర 89మంది ప్రాదేశిక సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉండూరు, వెంకటకృష్ణరాయపురం, వేట్లపాలెం, జీ.మేడపాడు, నవర నీటి సంఘాల ఎన్నికల పోలింగ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో, సామర్లకోట అర్బన్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కళాశాల ఆవరణలోనే ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించామన్నారు. ఈఎన్నికల్లో 14,923మంది రైతులు ఓటర్లగా ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎనిమిది మంది ఎలక్షన్ అధికారులను, ఎనిమిది మంది అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులను, 23మంది పోలింగ్ అధికారులను, 23మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులను నియమించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినట్లు తహశీల్దార్ చెప్పారు. వెంకటకృష్ణ రాయపురం నీటి సంఘ అధ్యక్షులుగా మసిముక్కల వెంకటప్రసాద్, ఉపాధ్యక్షులుగా చవ్వాకుల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి.మేడపాడు నీటిసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, టీసీలను కాకినాడ జిల్లా తెలుగురైతు కమిటీ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసు, మలకల వెంకటేశ్వరరావు, రైతులు పూలమాలలతో అభినందించారు. బిక్కవోలు నీటిసంఘ ఉపాధ్యక్షుడిగా పెదబ్రహ్మాదేవం గ్రామానికి చెందిన రైతు పడాల లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కూటమి నూరు శాతం సక్సెస్ రేట్

పిఠాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): నీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థులు అన్నిచోట్ల గెలుపొంది నూరుశాతం సక్సెస్ రేటు సాధించారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. ఏలేరు, పీబీసీ నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా, ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులుగా ఎన్నికయిన ప్రతినిధులు శనివారం పిఠాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వర్మను కలిశారు. ఈ సందర్భంగా వర్మ వారిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జనసేన నేతల అభినందనలు

నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లుగా ఎన్నికయిన ప్రతినిధులు ఎమ్మెల్సీ హరిప్రసాద్, పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులను కలిశారు. నీటిసంఘాల ప్రతినిధులను వారు అభినందించారు.

గొల్లప్రోలులో ఎన్నికలు ప్రశాంతం

గొల్లప్రోలు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు జిల్లాపరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో ఏలేరు, పీబీసీ నీటిసంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పీబీసీ నీటి సంఘం అధ్యక్షుడిగా దువ్వ కొండలరావు, ఏలేరు నీటి సంఘం అధ్యక్షుడిగా ఊటా నానిబాబులు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

15 సాగునీటి సంఘాలకు ఎన్నికలు

పెద్దాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 15నీటి సంఘాలకు సంబంధించి 110మంది సభ్యులు ఏకగ్రీవమైనట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. తిరుపతి నీటి సంఘానికి 10, పులిమేరు 12, పెద్దాపురం 10, కట్టమూరు 7, కాండ్రకోట 11, అలాగే పుష్కర కాలువకు సంబంధించి రెండు నీటి సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘంలో ఆరుగురు సభ్యులు ఉన్నారు. అలాగే ఎనిమిది మైనర్ ఇరిగేషన్ ఉన్నాయి. మొత్తం అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవయ్యాయి. కట్టమూరు నీటి సంఘానికి అధ్యక్షుడుగా మాదిరెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షుడుగా చేవ విజయరామరాజు, తిరుపతి నీటి సంఘానికి అధ్యక్షుడుగా మొయిళ్ల పెదవెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడుగా చిక్కాల రామగంగాధరరావు, రాఘవమ్మ చెరువు నీటి సంఘానికి సానిపిన శ్రీను, ఉపాధ్యక్షుడుగా సబ్బినీడి హరిబాబు, పుష్కర నీటి సంఘానికి అధ్యక్షుడుగా చుండ్రు రామకృష్ణ, తోట చెరువు నీటి సంఘం అధ్యక్షుడుగా కంటిపూడి వీరనేని, ఉపాధ్యక్షుడుగా నల్లల వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు) శుభాకాంక్షలు తెలిపారు.

72 నీటి సంఘం డైరెక్టర్లు ఏకగ్రీవం

కొత్తపల్లి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలంలో 6 నీటి వినియోగదారుల సంఘాలకు శనివారం నిర్వహించిన డైరెక్టర్ల ఎన్నికల్లో 72మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తహసీల్దార్, ఆథరైజ్డ్ ఆఫీసర్ జి.చిన్నారావు చెప్పారు. అలాగే 6నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తపల్లి నీటి వినియోగదారుల అధ్యక్షులుగా తలారి వెంకటరమణ త్రిమూర్తులు, ఉపాధ్యక్షులుగా కుక్కల నాగవరలక్ష్మి, కొమరగిరి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుగా కరారి రాజబాబు, ఉపాధ్యక్షులుగా తోట ప్రసాద్, యండపల్లి నీటి వినియోగదారుల అధ్యక్షులుగా మురాలశెట్టి సునీల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జ్యోతుల లక్ష్మణకుమార్, ఇసుకపల్లి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుగా నడింపల్లి సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులుగా చెలుకూరి నాగబాబు, నాగులాపల్లి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుగా అనిశెట్టి సత్యానందరెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతపల్లి సూర్యనారాయణ, రమణక్కపేట నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుగా పెనుమల్లు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా మురాలశెట్టి సత్తిబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహసీల్దార్ చిన్నారావు తెలియజేశారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

పిఠాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఏలేరు, పీబీసీ నీటి సంఘాల ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికలను తహసీల్దారు వీవీ గోపాలకృష్ణ పర్యవేక్షించారు. ఏలేరు ఇరిగేషన్ పరిధిలో జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కుమారపురం నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నాళం నాగేశ్వరరావు, కోలా రాజు, విరవాడకు కొత్తెం లోవరాజు, బత్తిన వెంకటసత్యనారాయణ, పిఠాపురం-1కు దాసరి రామారావు, కె.రాజా, పిఠాపురం-2కు సోము సత్యనారాయణ, మాగాపు గొల్లబాబు, పిఠాపురం-3కి కొత్తెం వీర వెంకట సత్యనారాయణ(బాబూరావు), రావుల రవిబుల్లియ్య, మల్లాం నీటి సంఘానికి కుంపట్ల చెల్లారావు, మలిరెడ్డి వీరవెంకటరమణ, మంగితుర్తికి ఎలుగంటి గంగా వెంకటరమణ, సబ్బారపు ఉదయభాస్కర్, పి.దొంతమూరుకు ఆర్.రామచంద్రరావు, వై.వెంకటేశ్వరరావు, పి.రాయవరానికి కారపురెడ్డి కృష్ణ, రెడ్డి సత్యనారాయణ, చిత్రాడ పీబీసీ నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బస్వా సత్తిబాబు, రొంగల శ్రీనివాసరావు, పి.దొంతమూరు చెరువు నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పడాల నాగేశ్వరరావు, కర్రి భవానీలు ఎన్నికయ్యారు.

రైతు శ్రేయస్సే ధ్యేయంగా పని చేయాలి

సర్పవరం జంక్షన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సాగునీటి అవసరాలు గుర్తించి వారి అభ్యున్నతికి పాటుపడాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో శనివారం నీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూఏ)ల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, టీసీ సభ్యులు గొడారిగుంటలో ఎమ్మెల్యే పంతం నానాజీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా 11మంది సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ సభ్యులను ఎమ్మెల్యే నానాజీ అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 11 నీటి వినియోగదారుల సంఘాలుండగా ఇందులో 5జనసేన, 5టీడీపీ, 1బీజేపీ పార్టీలకు చెందిన వారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా రైతులు ఎన్నుకున్నారన్నారు. ఒక్కో సంఘంలో 12మంది టీసీ సభ్యులు వెరసి 132మంది టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగిందన్నారు. కూటమికి చెందిన రైతు నాయకులు పాల్గొన్నారు.

'అల్లు అర్జున్ అరెస్ట్ సరికాదు'

సర్పవరంజంక్షన్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ముందస్తు నోటీసు లేకుండా ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాలకన్నబాబు అన్నారు. శనివారం వైద్యనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సినీ హీరో అరెస్ట్ అన్నారు. అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేస్తే తప్పేంటని రేవంత్‌రెడ్డి పేర్కొనడం దారుణమన్నారు. రాజమండ్రిలో 2015 పుష్కరాల్లో 27మంది చనిపోయారని, అప్పుడు ఎందుకు చంద్రబాబుపై చర్యలు తీసుకోలేదన్నారు.

ఇంద్రపాలెంలో గడ్డివాములు దగ్ధం

కాకినాడ రూరల్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఇంద్రపాలెంలోని యాదవపేటలో ఎం.శ్రీను, సూరిబాబులకు చెందిన 2గడ్డివాములు, ఒక పశువులశాల శనివారం దగ్ధమైనట్లు కాకినాడ అగ్నిమాపకశాఖాధికారి వి.సుబ్బారావు తెలిపారు. రూ.లక్షవరకూ నష్టం జరిగిందన్నారు.

యానిమేటర్‌పై విచారణ

సర్పవరం జంక్షన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పి.వెంకటాపురం యానిమేటర్ వల్లు కనకమహాలక్ష్మిపై శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సీసీ రాంబాబు విచారణ నిర్వహించారు. గ్రూపు సభ్యుల రికార్డు, తీర్మానాలు, బ్యాంకు పుస్తకాలను పరిశీలించి, పలువురు సభ్యుల నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

లోక్ అదాలత్ 108 కేసుల పరిష్కారం

ప్రత్తిపాడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు కోర్టులో శనివారం జడ్జి కాటం భాను ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో 108 కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ బెంచ్ న్యాయవాదులు అవసరాల దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన సాగునీటి అభ్యర్థులను అభినందిస్తున్న యనమల రామకృష్ణుడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

వై.రామవరం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండలంలో శనివారం జరిగిన ఆయకట్టు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులను అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా ఎన్నికున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి తెలిపారు. ఎన్నికల అధికారి ఎంఈవో తాతబ్బాయి దొర ఆధ్వర్యంలో జరిగిన దుమ్మకొండ ఆయకట్టు అధ్యక్షుడిగా పల్లాల రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గుడ్ల భాస్కరశివప్రసాద్ ఎన్నికయ్యారు. పిండికొండ ఆయకట్టుకు బొరగా అబ్బాయిదొర అధ్యక్షుడిగాను చదల విశ్వనాథరెడ్డి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ నీటి సంఘాల అధ్యక్షుడు పల్లాల మాధవరెడ్డి, పల్లాల అబ్బాయిరెడ్డి, టీడీపీ నేతలు ముప్పా సత్యనారాయణ, కారు భద్రం పాల్గొన్నారు.

అడ్డతీగల: అడ్డతీగల మండలం దుర్వర్తి పంచాయతీ ఊటచెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ నాగరాజు తెలిపారు. పల్లాల చిన్నకొమ్మారెడ్డిని నీటి సంఘ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. వైస్ చైర్మన్‌గా రెడ్డిప్రోలు లక్ష్మణరావు ఎన్నికయ్యారు..

దేవీపట్నం: మండలంలో 11 చెరువులకు శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఎన్నికయ్యారు. ఆయా ఎన్నికల కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల కేంద్రాలను తహసీల్దార్, సిబ్బంది పరిశీలించారు. అయితే ఇందుకూరులో నామినేషన్ వేయడానికి కూడా ఎవరూ రాకపోవడంతో ఎన్నిక నిలిపివేశారు.

రాజవొమ్మంగి: శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో ప్రతిచోట టీడీపీ బలపరిచిన సభ్యులు ఏకగ్రీవగా ఎన్నికయ్యారు. వట్టిగడ్డ రిజర్వాయరు సంఘానికి చైర్మన్‌గా కొసిరెడ్డి సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా శివ సత్యనారాయణ, సిగంపల్లి సంఘానికి చైర్మన్ కెలెల సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా సింగిరెడ్డి సత్యనారాయణ, జడ్డంగిపాల కాలుల సంఘానికి చైర్మన్ గా బి.సూర్యప్రకాశరావు, వైస్ చైర్మన్ సీహెచ్ నూకరాజు, జడ్డంగి కె.సత్యసుందరరావు, చంద్రరావు, కొండ లింగంపర్తి గడుతూరి. ముసలి, వసంతకుమారి, ఉర్లాకులపాడు కోసూరి సోమరాజు, జర్తా.రమణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు మండల టీడీపీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, కార్యదర్శి ముప్పన.కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ స్థానిక తహసీల్దార్ అల్లు సత్యనారాయణ పర్యవేక్షించారు.

పులి దాడిలో చనిపోయిన
పశువుల యజమానులకు నష్టపరిహారం


నష్టపరిహారం అందజేస్తున్న అటవీ శాఖాధికారులు

కూనవరం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల పులి దాడిలో చనిపోయిన పశువుల యజమానులకు అటవీ శాఖాధికారులు నష్టపరిహారం చెల్లించారు. సెప్టెంబరు 30వ తేదీన బోదునూరు గ్రామంలో రెండు పశువులపై పులి దాడిచేసి చంపేసిన సంగతి తెలిసిందే. ఎద్దు యజమాని అయిన సోడేశ్రీనుకు రూ.25 వేలు, ఆవు యజమాని తుష్టిజోగయ్యకు రూ.40 వేలు అందజేశారు. ఈ పరిహారాన్ని సబ్ డివిజనల్ ఫారెస్టు అధికారి కెవిఎస్ రాఘవరావు, ఫారెస్టు అధికారి ఎం.కరుణాకర్ అందజేశారు. డీఆర్వో అనిల్‌కుమార్, ఎఫ్‌బీవో నాగలక్ష్మి, గ్రామ పెద్దలు పుల్లయ్య, కామేష్ పాల్గొన్నారు.

గంజాయితో ఇద్దరి అరెస్ట్

మోతుగూడెం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మోతుగూడెం ఎస్ఐ శివనారాయణకి వచ్చిన సమాచారం మేరకు మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న చెక్‌పోస్టువద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా డొంకరాయి వైపు నుంచి చింతూరు వెళుతున్న హోండా వాహనం ఆపగా ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 5కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ విలువ రూ.25వే లు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఒడిసా నుంచి కృష్ణా జిల్లాకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన 29 ఏళ్ల షేక్ సిరాజ్, ఒడిసా చిత్రకొండకు చెందిన 19 ఏళ్ల కిలో బుద్దగా గుర్తించామన్నారు. తనిఖీల్లో ఏఎస్ఐ రాజేశ్వరరావు, హెచ్‌సీ పురుషోత్తం, పీసీఎస్ సుబ్బారావు, సన్యాసిరావు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి పల్లెలోను సీపీఐను బలోపేతం చేద్దాం



కొత్తపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన సీపీఐ నాయకులు

చింతూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి పల్లెలో పార్టీని బలోపేతం చేద్దామని సీపీఐ చింతూరు డివిజను నాయకుడు గుజ్జా మోహనరావు పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లిలో కరణం చిన్నరామయ్య అధ్యక్షతన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చురుగ్గా చేపట్టాలన్నారు. అనంతరం ఆ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో కొత్తపల్లిలో సీపీఐ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈమేరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తుర్రం మురళి, నాయకులు రంగయ్య, కరణం బొజ్జి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే భర్తను విమర్శించడం సరికాదు'

ఎటపాక, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవీ భర్త మఠం భాస్కర్‌ను మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి విమర్శించడం సరికాదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు విజ్జగిరి రవితేజ అన్నారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో 2019 నుంచి 2024 వరకు రంపచోడవరం నియోజవర్గంలో షాడో ఎమ్మెల్యేగా వ్యవరించిన వైసీపీ నేత ఏవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఆ సమయంలో కేవలం మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి కీలుబొమ్మగా మాత్రమే ఉన్నారని, ఎమ్మెల్సీ అనంతబాబు షాడో ఎమ్మెల్యేగా వ్యవరిస్తూ దందాలు, కబ్జాలు, అనేక రకాల మాఫీయాలకు పాల్పడ్డారని తెలిపారు. గతంలో పాలకులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి, తమ స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యారని అన్నారు. ఎమ్మెల్యే భర్త మఠం భాస్కర్‌పై చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి వెనక్కి తీసుకుని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఎటపాకలో సొంతపార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ అనంతబాబు చర్యలను తీవ్రంగా తప్పుపడుతూ విమర్శించారని గుర్తు చేశారు.

రైతుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ● ప్రశాంతంగా సాగునీటి సంఘ ఎన్నికలు


ఎన్నికైన వారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


తొండంగి మండల సాగునీటి సంఘం అధ్యక్షులు


ప్రత్తిపాడులో ఎంపికైన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

తునిరూరల్, డిసెంబరు 14: తుని నియోజకవర్గ పరిధిలో సాగునీటి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసి నియోజకవర్గవ్యాప్తంగా 53 సంఘాలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎంపికైన సాగునీటి సంఘ అధ్యక్షులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. యనమల వీరిని అభినందించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాలకవర్గాలు పని చేయాలని రైతుల అవసరాలు గుర్తించి తదనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలని కోరారు.

16 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

తొండంగి: సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం మండలంలో 16నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా అన్నీ ఏకగ్రీవంగా టీడీపీ కైవసం చేసుకుంది. ఏవీనగరం పీబీసీ-13 నుంచి యనమల నాగేశ్వర్రావు, కోదాడ పీబీసీ 14నుంచి నేమాల అప్పారావు, పుష్కర నీటి సంఘాలకు సంబంధించి రావికంపాడు నుంచి వెల్నాటి గంగాధర్, ఏ.కొత్తపల్లి నుంచి పబ్బు శివనారాయణ, పంపా ప్రాజెక్టుకు సంబంధించి గోపాలపట్నం 1నుంచి సోము చక్రం, పంపా 5 తొండంగి 1 నుంచి నామాల సుభద్రరావు, పంపా 6 తొండంగి 2 నుంచి నాగం సత్యన్నారాయణ, పంపా2 ఏ.కొత్తపల్లి నుంచి నేమాల నాగేశ్వర్రావు, పంపా 3 శృంగవృక్షం నుంచి జువ్వల దండుబాబు, పంపా 4 కృష్ణాపురం నుంచి బైరావజ్జుల రామచంద్రమూర్తి, ఏవీ నగరం సీతయ్య చెరువు అధ్యక్షుడిగా కొయ్యా వెంకట గంగాధరరావు, పిఇచిన్నయ్యపాలెం సన్యాసి చెరువు అధ్యక్షుడిగా వీసం వీర సత్యన్నారాయణ, బెండపూడి పెదకాగితాలమ్మ చెరువు చైర్మన్‌గా కొరపాటి కన్నబాబు, రావికంపాడు రాజు చెరువు చైర్మన్‌గా పోసిన చక్రరావు, పిఇ చిన్నయ్యపాలెం పెద్దచెరువు అధ్యక్షుడిగా తంగెళ్ళ శ్రీను, కొమ్మనాపల్లి ముకుందవాని చెరువు చైర్మన్‌గా కుర్రే సత్తిబాబులు చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో వీరందరినీ టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ పూల మాలలతో సత్కరించారు.

కోటనందూరు: మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ఎకగ్రీవంగా జరిగినట్లు తహశీల్దార్ సుభాష్ తెలిపారు. మొత్తం 20 సంఘాల్లో 10 మేజర్, 10మైనర్ సంఘాలు ఉన్నాయన్నారు. తాండవ రిజర్వాయర్ ప్రాజెక్టు పరిధిలో గల 10 సంఘాల్లో 19 సెగ్మెంట్ నుంచి అంకంరెడ్డిగోపి(అల్లిపూడి), 20నుంచి చింతకాయల వీవీఎస్ సురేష్‌కుమార్(అల్లిపూడి), 21 నుంచి సుర్ల రమణ(కె కొట్టాం),22నుంచిశెట్టి శ్రీనివాస్‌రావు(కోటనందూరు), 5నుంచి రుత్తల సత్యసీతయ్య(అల్లిపూడి), 27 నుంచి షేక్‌బడా సాహెబ్(పాతకొట్టాం), 8 నుంచి మేరపురెడ్డి జోగిబాబు(బీమవరపుకోట), 9 నుంచి లగుడు స్వామినాయుడు(బిళ్లనందూరు), 25 నుంచి కరక రాజకుమారి(కెఇ చిన్నయ్యపాలెం), 26 నుంచి ఇటంశెట్టి రమణమూర్తి(కెఇచిన్నయ్యపాలెం)లు ఏకగ్రీవం కాగా మైనర్ చెరువుల నుంచి బాబులు చెరువుకు గాడి వెంకటరమణ, మహదేవుని చెరువుకు యడ్ల త్రినాద్‌రావు, బొండుగెడ్డకు సుర్ల అప్పలనాయుడు, సింహాద్రిసాగర్‌కు రెడ్డిఅప్పలనాయుడు, వెదుళ్లగెడ్డకు మేరపురెడ్డి మహలక్ష్మీనాయుడు, ఎర్రచెరువుకు పెతంకంశెట్టి సూర్యనారాయణ, పెద్ద చెరువుకు రావాడ సన్యాసిదేవుడు, నిమ్మకొట్టుకు అల్లూరి లవరాజు, తమ్మయ్యచెరువుకు బంటుపల్లి త్రిమూర్తులరావు, మద్దికొట్టు చెరువుకు అంకంరెడ్డి గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జగ్గంపేట: నీటి సంఘాల ఎన్నికలు జగ్గంపేట మండలం ఇర్రిపాక, మర్రిపాక, మామిడాడ, రాయవరం గ్రామాల ఎన్నికలు జరిగాయి. ఇర్రిపాక గోపాలరావు చెరువుకు చైర్మన్‌గా జ్యోతుల ఈశ్వరరావు, వైస్ చైర్మన్‌గా జ్యోతుల నాగ రాజేశ్వరరావు, తాళ్ళూరు పుష్కర లిఫ్ట్ 6నీటి సంఘం అధ్యక్షుడిగా కుంద్రపు సూర్యారావు, ఉపాధ్యక్షుడిగా బొడ్డు అర్జున్‌రావు, జగ్గంపేట ఏలేరుకాలువ కమిటీ అధ్యక్షుడిగా రామవరం గ్రామానికి చెందిన గట్టిం జయబాబు, ఉపాధ్యక్షుడిగా జగ్గంపేట గ్రామానికి చెందిన వానశెట్టి ఎరకయ్య, మల్లిశాల, రాజపూడి, తిరుమలయపాలెం, పుష్కర కాల్వ కమిటీ అధ్యక్షుడిగా మిరియాల సత్యనారాయణ, మల్లిశాల, రాజపూడి, తిరుమలాయపాలెం, పుష్కర కాలువ కమిటీ అధ్యక్షుడిగా మిరియాల సత్యనారాయణ ఉపాధ్యక్షుడిగా అడ్లపోయిన చంటి, రాజపూడి వెంకటేశ్వర చెరువు కమిటీ అధ్యక్షుడిగా నంగన నారాయణరావు, ఉపాధ్యక్షుడిగా ముమ్మననాగేశ్వరరావు, గొల్లలగుంట దొర చెరువు కమిటీ అధ్యక్షుడిగా ముల్కీ శివకుమార్, ఉపాధ్యక్షుడిగా రాయుడు వీరవెంకట రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి ఘనంగా సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్‌లు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

గండేపల్లి: మండలంలోని గ్రామాల్లో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 13 చెరువులు, ఏడు కాలువలు ఉండగా అన్ని ఎన్నికలు కూడా ఏకగ్రీవమయ్యాయన్నారు. మురారి గ్రామంలో పుష్కర ఎత్తిపోతల వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నిమ్మలపూడి గోవిందరాజు, ఉపాధ్యక్షుడిగా బొల్లిన వేణు ఎన్నికయ్యారు.

కిర్లంపూడి: మండలంలో ఏలేరు కెనాల్‌కు సంబంధించి తొమ్మిది, పుష్కర కాలువకు సంబంధించి ఒకటి, చెరువులు మూడు నీటి సంఘాలకు ఎన్నికలు శనివారం నిర్వహించారు. 13చోట్ల ఎన్నికలు కూడా ఏకగ్రీవంగా జరిగాయి. తహసీల్దార్ చిరంజీవి, ఇరిగేషన్ ఏఈ శేషగిరిరావు, పలువురు అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ముక్కొల్లు నీటి సంఘం అధ్యక్షుడిగా బస్వా వీరబాబు, సోమవరం నీటిసంఘం అధ్యక్షుడిగా జ్యోతుల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. వీరిని ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, వీరంరెడ్డి కాశీబాబు, భూపాలపట్నం ప్రసాద్, సర్పంచ్ జ్యోతుల రాంబాబు, రాజా, టీడీపీ మండలాధ్యక్షుడు చదరం చంటిబాబు, కుర్ల చినబాబు, తూము కుమార్, గుడాల రాంబాబు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, బొదిరెడ్ల సుబ్బారావు, గంధం ఈశ్వరరావు, గొడే దొరబాబు, బ్రహ్మానందం, సూరిబాబు, జంపన సీతారామచంద్రవర్మ, గంగిరెడ్ల దొరబాబు, మంచికంటి శ్రీను, జట్ల వీరబాబు, శ్రీనువాస్ పలువురు సత్కరించారు.

17 సంఘాలకు ఏకగ్రీవం

ప్రత్తిపాడు: మండలంలోని 138 టీసీలకు సంబంధించి 135సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో 17సాగునీటి సంఘాలకు 17 మంది అధ్యక్షులుగాను, మరో 17మందిని ఉపాధ్యక్షులుగాను ఎన్నుకున్నారు. లంపకలోవ సాగునీటి సంఘానికి ఎన్నికైన ప్రతినిధులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభినందించారు. మండలంలో సాగునీటి సంఘ ఎన్నికలను ప్ర శాంతంగా నిర్వహించేందుకు తహసీల్దార్ సూర్యప్రభ, ఎస్ఐ లక్ష్మీకాంతం, ఇరిగేషన్ ఏఈ ఇబ్రహీం, డిప్యూటీ తహసీల్దార్ కె.పుణ్యవతి, ఆర్ఐ గోపాలకృష్ణ, అధికారులు ఎన్నికలను పర్యవేక్షించారు.

రౌతులపూడి: మండలంలో 14 సంఘాలకు గానూ 84మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

ఏలేశ్వరం: శనివారం వైఆర్‌పీ 2కు 6స్థానాలకుగాను 6నామినేషన్లు దాఖలుకావడంతో ఆరు డైరెక్టర్ల స్థానాలు అధికారపార్టీకి ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి కుడిపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. అధ్యక్షులుగా సామంతుల కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షుడిగా చిలకమర్తి మనీశ్వరరావు, సిరిపురం నుంచి చిలకమర్తి ఆదినారాయణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

శంఖవరం: మండలంలో 5 చెరువులకుగానూ నీటిసంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు తహసీల్దారు పోతురాజు తెలిపారు. కత్తిపూడి వెంకన్నదొర చెరువుకి దేశలింక వెంకటలక్ష్మి, అన్నవరం రిజర్వాయర్ చెరువు రెడ్డి రమణ, కొంతంగి బాలరాజు చెరువుకి వట్టికోళ్ళ కృష్ణ, కన్నప్ప చెరువు సంఘానికి బద్ది లోవరాజు, శంఖవరం పెద బాబన్నదొర చెరువుకి దాసరి నాగసత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వీరికి ఆయా రిటర్నింగ్ అధికార్లు నియామకపత్రాలను అందించారు. వీరిని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పర్వత సురేష్, బద్ది రామారావు, శివ, వెంకటసుభాష్, వెంకటరమణలు అభినందించారు.

నేడు ప్రత్తిపాడులో దేవర్ష్ ఆసుపత్రి ప్రారంభం


ప్రారంభం కానున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి


చైర్మన్ డాక్టర్ డి. విజయ

ప్రత్తిపాడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఫైర్‌స్టేషన్ సమీపంలో సూపర్ స్పెషాలిటీ సదుపాయాలతో నూతనంగా నిర్మించిన దేవర్ష్ ఆసుపత్రిని ఆదివారం ఉదయం ప్రారంభించినట్లు ఆసుపత్రి చైర్మన్ డి.విజయ తెలిపారు. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా, జగ్గంపేట, పెద్దాపురం ఎమ్మెల్యేలు జ్యోతులనెహ్రూ, చినరాజప్పలు ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొంటారని డాక్టర్ విజయ తెలిపారు. ప్రత్తిపాడు ప్రాంతంలోని ప్రజలకు గైనకాలజీ, యూరాలజీ, జనరల్ సర్జరీ, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, కార్డియాలజీ, అంకాలజీ, గాస్ట్రో అంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ట్రామాక్రిటికల్ కేర్, డర్మటాలజీ తదితర విభాగాలను మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో తెచ్చేందుకు ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ ఆసుపత్రిలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బి.అంజినాయక్‌తో పాటు పలు రకాల వైద్య నిపుణులు రోగుల వైద్యసేవలకు అందుబాటులో ఉంటారని, ఆసుపత్రి సేవలను ప్రత్తిపాడు, జగ్గంపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'ఎమ్మెల్యే రుణం తీర్చుకోలేను'

జగ్గంపేట, డిసెంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొత్త కొండబాబు)ను గోకవరం ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా టీడీపీ వాణిజ్య విభాగంఅధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు ఆధ్వర్యంలో గోకవరం ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు బత్తుల నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా కొండబాబును సత్కరించారు. కొండబాబు మాట్లాడుతూ నన్న గుర్తించి ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడుడడుడుడు జ్యోతుల నవీన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. గౌరవాధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, భక్తుల నా నాజీ, బత్తుల వెంకన్నబాబు, బత్తుల సూరిబా బు, ముమ్మిడివరపు నారాయణరావు, పసుమర్తి మరిడిరాజు, పసుమర్తి బుజ్జి, సోడిశెట్టి గోపి, బత్తుల టింకు, యక్కల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల భిక్షాటన

ప్రత్తిపాడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో శనివారం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు భిక్షాటన చేశారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రధాన రహదారిపై ఈ భిక్షాటన కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ చిన్నింపేట వద్ద ఇంటర్ స్నాక్ క్యాషు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మూతవల్ల 400 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా యాజమాన్యం పరిశ్రమలు మూసివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమపై ఆధారపడి 10 సంవత్సరాలుగా కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఈ పరిశ్రమమూత వేయడంతో వారంతా రోడ్డున పడ్డారన్నారు. వెంటనే పరిశ్రమను తెరపించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బాబీ, కాంతం, రామదుర్గ, జయలక్ష్మి,భాగ్యలక్ష్మి, అన్నపూర్ణ, శివాలక్ష్మి, పాపారత్నం, చంటి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా తిరునాళ్లు జరుపుకోవాలి: డీఎస్పీ

గండేపల్లి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రశాంతమైన వాతావరణంలో మురారి దుర్గమ్మ తిరునాళ్ల జరుపుకుని అమ్మవారిని దర్శించుకోవాలని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు అన్నారు. మండలంలో మురారి గ్రామ శివారున వెలసిన కనకదుర్గమ్మ తిరునాళ్ల ఈనెల 17వతేదీ మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభం కావడంతో శనివారం డీఎస్పీ శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యువీ శివనాగబాబు తిరునాళ్ల జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పార్కింగ్ ప్రదేశాలు కల్పించాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, ఆలయ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.